Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 129 విశాఖపట్నం, 28 ఫిబ్రవరి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎన్నికల హామీలు నెరవేర్చాం : రాజ్‌నాథ్ సింగ్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని భవిష్యత్తులో ఏపీలో కూడా అధికారంలోకి వస్తామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం 'భారత్ రైజింగ్ అలైట్ మీట్' పేరుతో బీజేపీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పూర్తిస్థాయిలో నెరవేర్చారని చెప్పారు. 370 యాక్ట్, ట్రిపుల్ తలాక్‌లను రద్దు చేయగలిగామని అన్నారు. ఉమ్మడి పౌరసత్వాన్ని త్వరలో తీసుకువస్తామని తెలిపారు. భారత్ బలహీనమైన దేశం కాదని, ఒక బలమైన దేశమని చెప్పారు.

2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని అన్నారు. 2047 నాటికి బలమైన ఆర్థిక శక్తిగా ప్రపంచంలో ఎదుగుతామని వివరించారు. బీజేపీ మతతత్వం పార్టీ కాదని లౌకిక పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ అస్థిత్వానికి, అవినీతికి అమ్మలాంటిదని ఆరోపించారు. డిజిటల్ ఎకానమీలో భారతదేశం మొదటి స్థానంలో ఉందని అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో బీజేపీకు ఓటు బ్యాంకు ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

అయోధ్యలో రామ మందిరం నిర్మించి చూపించామన్నారు, ముస్లిమ్, క్రిస్టియన్ సోదరీమణులు అందరు తమ పార్టీకి తోబొట్టువులని వారికి న్యాయం కోసమే ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. ఒక్కప్పుడు భారతదేశం చెబితే ప్రపంచం వినేది కాదని, ఇప్పుడు మనము చెప్పిందే వినే పరిస్థితి వచ్చిందన్నారు. కొన్ని దేశాలు భారతదేశ అభివృద్ధి చూస్తున్నాయని, ప్రపంచం అంతా 21 శతాబ్ద దేశం అని చెప్తున్నారన్నారు. 2014 లో భారతదేశం అభివృద్ధిలో 11 నుండి 5వ స్థానంలోకి చేరుకుందని, రానున్న రోజులలో 3వ స్థానంకి చేరుకుంటుందని జోశ్యం చెప్పారు. ఆర్థిక నిపుణులు భారతదేశం ప్రపంచంలో ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతుందని చెప్తున్నారన్నారు. ఉక్రెయిన్, రష్యా దేశ యుద్ధం సమయంలో ఆ దేశ - ఎలైట్ ప్రతినిధులతో మోదీ మాట్లాడి 5 గంటల యుద్ధంకి బ్రేక్ వేసి మన విద్యార్థులను ఇండియాకు తీసుకువచ్చారని తెలిపారు. శ్వాసం ఖతర్‌లో మన ఆఫీసర్‌లను బంధించిన వారిని మోదీ బయటికి తీసుకువచ్చారని, అందులో ఉన్న ఒక ఆఫీసర్ మన మధ్యలో ఉన్నారని అతనిని ఆయన చూపించారు. బీజేపీ, ఇతర పార్టీలకు ఉన్న వ్యత్యాసం చెప్పాలి అంటే సమయం సరిపోదని, బీజేపీ దేశాన్ని అత్యున్నత శక్తిగా నిర్మించాలి అనే దిశగా పని చేయడానికి చేస్తుందని తెలిపారు. జీఎస్టీ అమలు చేసే సమయంలో నష్టం జరుగుతుందని కొంతమంది అన్నారని, అయితే అందులో వాస్తవం లేదని తేలిపోయిందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, ఎంపీలు జీవీఎల్ నరసింహా రావు, సీఎం రమేష్, పార్టీ నేతలు మాధవ్, విష్ణుకుమార్ రాజు, మేడపాటి కృష్ణారెడ్డి, నాగేంద్ర, సుహాసిని, ప్రకాష్ రెడ్డి, కాశీవిశ్వనాథ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరమైన భవిష్యత్తుకు శాస్త్ర విజ్ఞానం అవసరం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సుస్థిరమైన భవిష్యత్తుకు శాస్త్ర విజ్ఞానం దోహదపడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సి.వి. రామన్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం విద్యార్థుల ర్యాలీని పరిపాలనా భవనం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీగా ఏయూ మీదుగా బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్ వరకు తరలి వెళ్లారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రసంగించారు. యువత నిరంతర అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. యంత్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థగా నేడు ప్రపంచం మార్పు చెందుతోందని, దీనికి అనుగుణంగా యువతను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సునిశిత పరిశీలన, అవగాహన, అచరణ లక్షణాలను పెంపొందించు కోవాలని సూచించారు. సామర్థ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య రంగానికి అపారమైన నిధులను, ప్రోత్సాహాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్నారన్నారు. కోర్సుల రూపకల్పన, ప్రయోగశాలల ఆధునీకరణ, ఇంటర్న్‌షిప్‌లు కల్పన, స్టార్టప్ ఎకోసిస్టం అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. ఎడ్ ఎక్స్ కోర్సులను

(మిగతా 2లో)

## భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా? : పవన్



అవాంఛనీయ పరిస్థితుల్లో ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్సీ కోల్పోయిన టీం ఇండియా క్రికెటర్ హనుమ విహారికి జనసేనాని పవన్ కల్యాణ్ సంఘీభావం ప్రకటించారు. ఒక వైసీపీ కార్పొరేటర్ కారణంగానే హనుమ విహారి తన కెప్టెన్సీకి రాజీనామా ప్రకటించాల్సి వచ్చిందని పవన్ స్పష్టం చేశారు. భారత క్రికెటర్, ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్ కంటే, ఎటువంటి క్రికెట్ బ్యాక్ గ్రౌండ్ లేని స్థానిక వైసీపీ నాయకుడే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు చాలా విలువైన వ్యక్తిగా మారడం ఎంత అవమానం! అని పేర్కొన్నారు.

భారత క్రికెట్ జట్టుకు 16 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించి 1 సెంచరీ, 5 అర్ధసెంచరీలు సాధించిన విహారి, ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో కనబరిచిన పోరాట పటిమ మరువలేనిది అని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రా రంజీ జట్టు కెప్టెన్‌గా గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు ఐదుసార్లు నాకౌట్ దశకు అర్హత సాధించడంలో హనుమ విహారి పాత్ర ఎంతో ప్రముఖమైనదని వివరించారు.

ఓసారి విరిగిన చేతితో ఆడాడు, మరోసారి

(మిగతా 2లో)

## అమరావతి రైతులకు హైకోర్టులో భారీ ఊరట




ఏపీలో ఎన్నికల వేళ అమరావతి రాజధాని వ్యవహారం మరోసారి తెరపైకి వస్తోంది. ఇక్కడ రైతులకు గతంలో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను రద్దు చేసేందుకు వీలుగా రైతులకు సీఆర్డీయే ఇచ్చిన నోటీసులు కలకలం రేపాయి. వీటిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రైతులకు ఊరట లభించింది. ఈ నోటీసుల్ని రద్దు చేస్తూ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో గతంలో కేటాయించిన విధంగా యథాతథంగా వారికి ఈ ప్లాట్లు కొనసాగుతాయి.

గతంలో భూసమీకరణ కింద రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాట్లు కేటాయించింది. వీటిని రద్దు చేస్తూ మొత్తం 862 మందికి సీఆర్డీయే కమిషనర్ నోటీసులు జారీ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ సదరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. సీఆర్డీయే చట్టం కింద భూసమీకరణలో ఇచ్చిన ప్లాట్లను రద్దు చేయడంపై వాదనలు జరిగాయి. ఈ ప్లాట్ల రద్దు సీఆర్డీయే చట్టానికి విరుద్ధమని న్యాయవాది ఇంద్రనీల్ బాబు వాదనలు వినిపించారు. అసలు సీఆర్డీయే మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా కమిషనర్ ఈ నోటీసులు జారీ చేశారని వాదించారు.

అయితే ప్రభుత్వం మాత్రం సీఆర్డీయే చట్టంలో మార్పులు చేశామని, కాబట్టి ఈ నోటీసులు చెల్లుతాయని వాదించింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు సీఆర్డీయే కమిషనర్ రైతులకు ప్లాట్లు రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసుల్ని రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. దీంతో రైతులకు భారీ ఊరట దక్కినట్లయింది. ఇప్పటికే రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు సక్రమంగా లేకపోవడంతో పాటు వారికి కౌలు కూడా దక్కడం లేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు వారికి భారీ ఊరటగా భావించవచ్చు.

## నిరుద్యోగ యువత ఆసక్తి రంగాల వివరాలు సేకరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిరుద్యోగ యువత విద్యార్హతల మేరకు, వారు ఆసక్తి చూపే రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేందుకు అవసరమైన వివరాలు సేకరించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఇందుకు నిర్దిష్ట పట్టికను సంబంధిత అధికారులకు అందజేయాలని అన్నారు.

జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించే నేపథ్యంలో ప్రాథమిక సమావేశం జేసీ అధ్యక్షతన మంగళవారం ఉదయం ఆయన ఛాంబరులో జరిగింది.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ యువతను గుర్తించి, వారి విద్యార్హతలకు తగిన ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణను ఇవ్వాలని అన్నారు. ఇందుకు యువత ఆసక్తి చూపే రంగాలు, పనిచేయబోయే ప్రాంతాలపై వివరాలను సేకరించాలన్నారు. దీనిపై యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. తొలుతగా గాజువాక నియోజక వర్గ పరిధిలోని నిరుద్యోగ యువత వివరాలను సేకరించాలని, ఆ తదుపరి ఆయా అధికారులు చేపట్టవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియ రానున్న రెండు వారాల్లో పూర్తిచేయాలని జేసీ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సాయికృష్ణ చైతన్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సిహెచ్.గణపతి, సెట్విస్ సీఈఓ డి.కీర్తి, నేక్ సహాయ సంచాలకులు రవి కుమార్, జిల్లా యువజన అధికారి జి. మహేశ్వరరావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ ఎస్.మోహన లక్ష్మి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం
ఇంద్రకీలాద్రి, విజయవాడ.
అందరికీ
శుభ ఆహ్వానం





అవధాన సరస్వతీ పీఠాధీశ - బృహత్ ద్విసహస్రావధాని
బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణి శర్మ వారిచే
శ్రీదుర్గా సౌందర్యలహరి మహాశతావధానం
ది.26.02.2024, సోమవారము నుండి ది.01.03.2024, శుక్రవారం వరకు
సమయం : ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.
వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ.
సదా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల సేవలో...
కర్నాటి రాంబాబు
చైర్మన్ ధర్మకర్తలమండలి
కె.ఎస్.రామరావు
కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయిలు)

### సుస్థిరమైన భవిష్యత్తుకు శాస్త్ర విజ్ఞానం అవసరం

రాష్ట్ర యువతకు ఉపయుక్తంగా ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. క్రమశిక్షణ, నైతిక ప్రవర్తన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. శాస్త్రీయ వైఖరులు పెంపొందించుకోవాలని సూచించారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ మీ వైఖరులే మీ భవిష్యత్ ప్రగతిని నిర్దేశిస్తాయన్నారు. వర్సిటీ వసతులను సద్వినియోగం చేసుకుంటూ, ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలన్నారు. మీలోని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వెలికితీయాలన్నారు. అపజయాలు లేకుండా నేర్చుకోవడం సాధ్యం కాదన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ కళాశాల పరిధిలో 25కి పైగా పేటెంట్‌లు దాఖలు చేసామని, 82 శాతం విద్యార్థులకు గతేడాది ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఏయూలో 9 సంవత్సరాలకుపైగా కాలం సి.వి రామన్ పనిచేసారన్నారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ అనూరాధ కామేశ్వరి, సంధ్య దీపిక, పాకల మండలి సభ్యులు ఆచార్య పి.సునీత, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ వై.రాజేంద్ర ప్రసాద్,టి.శోభశ్రీ, ఎస్.కె భట్టి,జి.శశిభూషణ రావు, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**సైకాలజీ విభాగంలో**

ఆంధ్ర విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో సైన్స్‌డేని పురస్కరించుకుని ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసారు. దీనిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి వీసీ ప్రసాద రెడ్డి ప్రసంగించారు. ప్రజల మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను సైకాలజిస్టులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎం.డి ఎస్.దివాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విభాగంలో వివిధ మానసిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగినవారు వీటిని వినియోగించుకోవచ్చును.

### భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా?: పవన్ కల్యాణ్

మోకాలి గాయంతో ఆడాడు. భారత జట్టు కోసం, మరీ ముఖ్యంగా ఆంధ్రా రంజీ టీమ్ కోసం తన క్రీడాశక్తినంతటినీ ధారపోశాడు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

"జగన్ మోహన్ రెడ్డి గారూ, మన ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్‌ను రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినప్పుడు ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉపయోగం ఏంటి?" అంటూ సీఎం జగన్ ను ప్రశ్నించారు.

"ప్రియమైన హనుమ విహారి గారూ, మీరు దేశానికి, రాష్ట్రానికి చాంపియన్ ప్లేయర్. మీ విశిష్ట సేవలతో ఆంధ్రాలోని చిన్న పిల్లల్లో స్ఫూర్తిని నింపి, క్రీడాకారులను ఉత్తేజపరిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలుగువారిగా, క్రికెట్‌ను అమితంగా ఇష్టపడే వ్యక్తులుగా మీకు జరిగిన అన్యాయానికి, మన రాష్ట్ర క్రికెట్ సంఘం మీ పట్ల వివక్ష చూపిన తీరుకు మేం చింతిస్తున్నాం. మీకు భవిష్యత్‌లో మంచి జరగాలని కోరుకుంటున్నాను.

ఆటగాళ్లను గౌరవించడం తెలిసిన రాష్ట్ర క్రికెట్ సంఘంతో మీరు వచ్చే ఏడాది మళ్లీ ఆంధ్రా తరపున ఆడతారని నేను విశ్వసిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాబోయే సార్వత్రిక ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణతో కలసి నర్సీపట్నం ఎలమంచిలి ప్రాంతాలలో పర్యటించారు. రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పోలింగ్ సామగ్రి భద్రత, డిస్ట్రిబ్యూషన్, సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికా యుతంగా పనులను విభజించి అనుభవజ్ఞులైన అధికారులు, సిబ్బంది సలహాలతో చిన్న తప్పునకు కూడా అవకాశం లేకుండా చూసుకోవాలన్నారు. నర్సీపట్నం ఆర్డీవో, ఈఆర్ఓ హెచ్.వి. జయరామ్ ఎన్నికల ముందస్తు ఏర్పాట్లును గూర్చి కలెక్టరు, ఎస్.పి.లకు వివరించారు. ఎన్నికల పరిశీలకుల క్యాంప్ కార్యాలయం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగా తనిఖీచేసి పై నుండి వచ్చే అధికారులకు, ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన భద్రతా చర్యలకు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ నర్సీపట్నం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద భద్రతాపరమైన సూచనలు చేశారు. కేంద్ర పారా మిలిటరీ బలగాలుతో గార్డు వేసుకోవాలని టౌన్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్‌కు తెలిపారు.

అనంతరం పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం లోని నక్కపల్లి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ కలసి కళాశాల ప్రాంగణం అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ కళాశాలలో కేటాయించిన రూములను పరిశీలించి విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కళాశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పటికే విద్యుత్తు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఫైర్ తదితర శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ఇక్కడకు చేరుకొని ముందుగా పరిశీలించిన మేరకు స్ట్రాంగ్ రూముల పరిస్థితులను తెలియజేసిన మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈవీఎంలు భద్రపరిచే గదులతో పాటు అందుకు అవసరమైన భద్రత సిబ్బంది ఉండేందుకు కూడా గదులను కేటాయించమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇక్కడి నుంచి డిస్ట్రిబ్యూషన్ ఏ విధంగా చేయవచ్చు జోన్లు వారీగా వాహనాలు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఏ విధంగా చేయాలనేది నివేదిక తయారు చేయమని సంబంధిత అధికారులతో పాటు ఆర్.ఓను ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్ లోగా సర్వసన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సంబంధించి ఈవీఎంల భద్రపరిచే విషయము అన్ని నివేదికల సిద్ధం చేసి తెలియజేయాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, నర్సీపట్నం, ఈఆర్‌ఓలు జయరామ్, పాయకరావుపేట ఈఆర్వో ఎస్.డి.సి., గీతాంజలి, ఎలమంచిలి ఈఆర్వో ఎస్.డి.సి. మనోరమ్మ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పౌర సరఫరాల శాఖ డి.ఎం. జయంతి ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు, నక్కపల్లి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానం చేపట్టే బ్రహ్మోత్సవాలకు విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను ఆహ్వానించారు. ఈ మేరకు శ్రీశైలం పండితులు, అధికారులు మంగళవారం పీఠాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని శివ భక్తులకు అనుగ్రహ భాషణం అందించాలని కోరారు. శ్రీశైలం దేవస్థానం ఘనాపాటి గంటి రాధాకృష్ణ, తదితర పండితులు పీఠాధిపతులను కలిసిన వారిలో ఉన్నారు.



**బుధవారం 28-02-2024**
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
**మాఘ మాసం**

| | |
|---|---|
| తిథి | : బ. చవితి రా. 12.57 |
| నక్షత్రం | : చిత్త పూర్తి |
| వర్జ్యం | : ప. 02.04 ల 03.48 |

### స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం కోసం శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెటి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ఆరాతీసి, యంత్రాగానికి పలు సూచనలు చేశారు. వారివెంట జిల్లా ఎస్పీ కె.మురళీకృష్ణ, ఈఆర్ఓ మనోరమ, జిల్లా అధికారులు, తహసీల్దార్ ఆర్. అప్పలరాజు, సిఐ ఎస్ కె గఫూర్, మున్సిపల్ కమిషనర్ కె.ఎస్.కొండలరావు, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎపిఈ పి డి సి ఎల్ కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ విష్ణు, సర్వేయర్ రామారావు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ 8వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-8 (వేపగుంట) పరిధిలో దుకాణాలు అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాలు కాలపరిమితికి, మార్కెట్లు ఒక సంవత్సరం కాలపరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 02-03-2024 ఉదయం 11 గంటలకు జోన్-8 (వేపగుంట) జోనల్ కార్యాలయంలో నిబంధనకు లోబడి కమీషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ హైమావతి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు

మరిన్ని వివరాలకు సంబంధిత జోన్-8 కార్యాలయము నందు పనివేళలో కార్యాలయ పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బిఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.
స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# విశాఖ సమాచారమ్

బుధవారం 28-02-2024


## తాత్వికత

'ఉత్త చేతులతో వచ్చాం. ఉత్త చేతులతోనే వెళ్తాం' అనుకోవడంలోని తాత్వికతను వివేకంతో అన్వయించుకోవాలి తప్ప, నిష్క్రియా పరత్వాన్ని కప్పిపుచ్చుకొనే ముసుగులాగా వాడుకోవడం విజ్ఞత కాదు. అలాంటి సందర్భాల్లో అవి శుష్క ప్రియాలవుతాయి. శూన్యహస్తాలుగా మిగిలిపోతాయి. ఫలానాది సాధించామని చెప్పుకోవడం ఎవరికి మాత్రం ఇష్టం ఉండదు? ఆశల రెక్కలు విప్పి హాయిగా ఎగరాలని, చుక్కల లోకాన్ని చుట్టిరావాలని ఆశించనిదెవరు? ఆసరాగా పందిరి వేసి, వేళకిన్ని నీళు పోస్తే ఎగబాకని తీగ ఉంటుందా, రేకులు విప్పారకుండా ఉంటుందా?

సాఫల్య సాధనలో తొలి అంశం సానుకూల దృక్పథం. 'సాధిస్తాను' అని సంకల్పం చెప్పుకోవడం చాలా అవసరం. అలాగని పని మొదలుపెట్టింది లగాయతు ఫలితం గురించి లెక్కలు వెయ్యడమన్నది సాధకుడి లక్షణం కాదు. దాని వల్ల ఆత్రుత, ఒత్తిడి హెచ్చి, ఏకాగ్రత పక్కదారి పడుతుంది. గమ్యం మరింత దూరమవుతుంది. వాకిట్లో కాలుపెట్టింది మొదలు వారణాసి ఎంత దూరమని లెక్కలు వేస్తుంటే- ఇక గంగాతీరం చేరేదెన్నడు? లౌకికం కావచ్చు-పారమార్థికం కావచ్చు. జీవిత సాఫల్యానికి వర్తించే సూత్రాలు, మార్గదర్శకాలు ఒకటే. అన్వయించుకోవడంలోనే ఉంది. ఆధ్యాత్మిక వేత్తలు, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆయా రంగాలకు వర్తించేలా వాటిని చెప్పినా అంతస్సూత్రం ఒకటే!

ఇందులో స్పష్టత, వ్యూహం, సహాయం- ఈ మూడు అంశాలూ ప్రధానమన్నది నిపుణుల మాట! ఎందుకు అని ప్రశ్నించుకోవడంలోనే సాధకుడి లక్ష్యం స్పష్టమవుతుంది. మానసికంగా సంబంధిత లక్ష్యంతో సారూప్యం చెందడం వీలవుతుంది. ముని బాలుడి శాపం వల్ల ఏడురోజుల్లో చావు తప్పదని తెలుసుకున్న పరీక్షిత్తు ప్రాయోపవేశానికి సిద్ధపడినా, శుకమహర్షి రాకతో చేరాల్సిన గమ్యం పట్ల స్పష్టత ఏర్పరచుకున్నాడు. వారం తిరగ్గానే మరణం ఎలానూ వస్తుంది. ఇప్పుడే బతుకును బలవంతంగా ముగించడం దేనికని తర్కించుకున్నాడు. విష్ణు సన్నిధికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని స్పష్టంగా ఏర్పరచుకుని, దానికి అనుగుణమైన మానసిక వైఖరిని అవలంబించాడు. భాగవత సప్తాహం ద్వారా జీవిత దిశగా పురోగమించాడు. సాఫల్యసాధనలో రెండో అంశం వ్యూహం. ఏడు రోజుల్లో భాగవతాన్ని వినేందుకు సిద్ధపడ్డ పరీక్షిత్తు ఈసురోమని చెవులొగ్గ లేదు. తరిగిపోతున్న దినాలను, ఆయువును తలచుకుంటూ కంటతడి పెట్టనూ లేదు. వినడాన్ని ప్రేమించాడు. విష్ణు సాన్నిధ్యం చేరుకోవడాన్ని ఆరాధించాడు. పరిపూర్ణమైన భక్తితో, అంకిత భావంతో, శ్రీమన్నారాయణుడి చరణయుగళంతో మమేకమై తనను తాను సమర్పించుకున్నాడు. విన్న కథల పట్ల, వినిపించిన శుక మహర్షి పట్ల కృతజ్ఞతను కలిగి ఉన్నాడు. ఈ వ్యూహమే ఆయనను సఫలుణ్ని చేసింది. పరీక్షిత్తు ఏ దశలోనూ నిరాశకు తావివ్వలేదు. నీలినీడలను సోకనివ్వలేదు. శుకమహర్షి చెబుతున్న కొద్దీ, శ్రద్ధాసక్తులు మూటకట్టుకుని, అడుగడుగునా పరిప్రశ్నలు వేస్తూ, అడిగి మరీ చెప్పించుకున్నాడు. సాఫల్యాన్ని పొందడంలో నిపుణులు సూచించిన మూడో అంశం- సహాయం. అది శుకమహర్షి రూపంలో సరైన సమయానికి లభించడం పరీక్షిన్మహారాజు చేసుకున్న అదృష్టం.

రాముడి విషయంలో రావణుడి చెరనుంచి సీతను విడిపించడాన్ని, పాండవుల విషయంలో కోల్పోయిన రాజ్యాన్ని తిరిగి సాధించడాన్ని సాఫల్య సాధనలుగా భావిస్తే వ్యక్తిత్వ వికాస నిపుణులు సూచించిన- 'స్పష్టత, వ్యూహం, సహాయం' అనే సూత్ర త్రయం వారికి ఎంత చక్కగా వర్తించిందో విశదమవుతుంది. దేశ కాలాదులతో నిమిత్తం లేకుండా జీవితంలోని లౌకిక, ఆధ్యాత్మిక రంగాలు రెండింటిలోనూ సాఫల్య సాధన సుసాధ్యమవుతుంది. చక్కని మార్గం ఉంది సంకల్ప శుద్ధి పట్ల మనసుండాలి!

# పలు సమస్యలపై కలెక్టర్ సమీక్ష



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం సకాలంలో లబ్ధిదారులకు అందేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, గడువు లోగా దరఖాస్తులను పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా॥ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్‌లో వైఎస్సార్ బీమా పథకానికి సంబంధించి క్లైమ్‌ల పరిష్కారం పురోగతి, బాధిత కుటుంబ సభ్యులకు మరణం, ఎఫ్ఐఆర్, ఫోరెన్సిస్ సైన్స్ లాబొరేటరీ పోస్టుమార్టం రిపోర్టులు వంటి ఇతర అర్హతలకు సంబంధించిన ధృవపత్రాల జారీలో చోటుచేసుకుంటున్న జాప్యంపై జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మున్సిపల్ కార్పొరేషన్, వైద్య ఆరోగ్యం, పోలీస్, జీజీహెచ్, పంచాయతీ శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం కింద ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5 లక్షలు, సాధారణ మరణానికి ఒక లక్ష నామినిగా నమోదు కాబడిన వ్యక్తి బ్యాంకు ఖాతలో నేరుగా డీబీటీ పద్ధతిలో సొమ్ము చేస్తుందన్నారు. బాధిత కుటుంబీకులకు సత్వరం ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా మృతుని యొక్క మరణం, ఎఫ్ఐఆర్, ఫొరెన్సిస్ సైన్స్ లాబొరేటరీ, పోస్టుమార్టం రిపోర్టులు వంటి ఇతర అర్హతలకు సంబంధించిన ధృవపత్రాలను సకాలంలో జారీ చేయాలన్నారు. ఈ క్లైమ్ లకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు వైఎస్సార్ బీమా పథకం కింద 757 క్లైమ్ లకు సంబంధించి రూ.10.81 కోట్ల లబ్ధిదారుల బ్యాంకు ఖాతలో జమ చేయడం జరిగిందని మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయాని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవీ.భాస్కరరావు, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, కాకినాడ నగర పాలక సంస్థ ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జే.నరసింహ నాయక్, డీసీహెచ్ఎస్ డా॥ స్వప్న, జీజీహెచ్ ఆర్ఎం డా॥ అనిత, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎన్ఎల్ యొక్క నాన్-కోర్ ఆస్తుల విక్రయం కోసం పెట్టుబడిదారుల (ఇన్వెస్టర్స్ మీట్) సమావేశానికి మంచి స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ విశాఖపట్నంలో మంగళవారం విశాఖపట్నంలో పెట్టుబడిదారుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ ఇన్వెస్టర్స్ మీట్ ఈ రోజు నగరంలో ఒక హోటల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సంస్థ అయిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ యాజమాన్యంలోని ల్యాండ్ పార్శిల్ బ్లాక్‌లు/ప్లాట్ల ఔట్‌రైట్ సేల్ కోసం నిర్వహించబడింది.

ఈ ఇన్వెస్టర్ల సమావేశం యొక్క ఉద్దేశ్యం ఆర్ఐఎన్ఎల్ యొక్క ఆస్తిని (నాన్-కోర్ ఆస్తులు) గురించి వివరించమే కాకుండా పెట్టుబడిదారులను ఆకర్షించడంతోపాటు వారి మరియు ఇతరుల ప్రశ్నలకు స్పష్టమైన వివరణ ఇవ్వడం కోసం ఏర్పాటు చేయబడింది.

జి.రాజారామ్ జిఎం (ఇంజనీరింగ్), ఎన్‌బీసీసీ జి. గాంధీ, ఆర్ఐఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్, మరియు రోహన్ కొప్పురవూరి, జిఎం ఎన్ఎల్ఎంసీ పెట్టుబడిదారుల సమావేశంలో పెట్టుబడిదారులు మరియు ఇతరులతో సంభాషించారు.

ఆర్ఐఎన్ఎల్ ప్రస్తుతం విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ-మద్దిలపాలెం (11.80 ఎకరాలు), ఆటో నగర్ (2.0 ఎకరాలు), పెదగంట్యాడ (0.089 ఎకరాలు)లో మొత్తం 13.89 ఎకరాల విస్తీర్ణంలో వేర్వేరు ల్యాండ్ ప్లాట్లు/బ్లాక్‌లను కలిగి ఉంది.

ప్రతిపాదన/ఈ-వేలం కోసం ఈ అభ్యర్థన కోసం 67,277 చదరపు గజాల స్థలం ప్లాట్లు/బ్లాక్‌ల రూపంలో, మొత్తం 130 నంబర్‌లతో బిడ్డర్ (ల)కి విక్రయించడానికి అందుబాటులో ఉన్నాయి. ఆర్ఐఎన్ఎల్ యొక్క ఈ నాన్-కోర్ ఆస్తులు ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా (ఎం/ఎస్ రైల్‌టెల్ ద్వారా) పారదర్శక పద్ధతిలో విక్రయించబడతాయి.

హెచ్‌బీ కాలనీలో ప్లాట్ పరిమాణం 129 నుండి 450 చదరపు గజాల వరకు ఉంటుంది మరియు దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 70,200/- నుండి రూ. 85,800/- వరకు మరియు మొత్తం అందుబాటులో ఉన్న ప్లాట్లు 111 ఉన్నాయి. బ్లాక్ పరిమాణం 635 - 5350 చదరపు గజాల వరకు ఉంటుంది మరియు దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 78,000/- నుండి రూ. 85,800/- మరియు అటువంటి 14 బ్లాక్ లు అందుబాటులో ఉన్నాయి.

ఆటో నగర్‌లోని బ్లాక్‌ల పరిమాణం 1676 - 2895 స్క్వేర్ యార్డ్ వరకు ఉంటుంది మరియు దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 30,000/- నుండి రూ. 32,000/- వరకు ఉంటుంది మరియు అటువంటి వి4 బ్లాక్‌లు అందుబాటులో ఉన్నాయి.

పెగంట్యాడలో అందుబాటులో ఉన్న సింగిల్ బ్లాక్ పరిమాణం 435 చదరపు గజాలు మరియు దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 20,500/-. ఆస్తి మొత్తం రిజర్వ్ ధర విలువ సుమారుగా రూ 480 కోట్లు ఉంటుంది.

ఆర్ఎఫ్‌పీ (ప్రతిపాదన కోసం అభ్యర్థన) 14.02.2024న జారీ చేయబడింది, 28.02.2024న ప్రీ-బిడ్ సమావేశం తేదీతో న జరీ చేబడింది. ఈఎండీని సమర్పించడానికి చివరి తేదీ 05.03.2024గా ఉండగా మరియు ఈ-వేలం(ఆక్షన్ ) 14.03.2024న ప్రారంభమవుతుంది.

ఈ నాటి ఇన్వెస్టర్స్ మీట్‌లో పెట్టుబడిదారులు, బ్యాంకర్లు, బిడ్డర్లు, డెవలపర్లు మరియు అనేక వ్యక్తిగత బిడ్డర్లతో పాటు క్రెడాయితో సహా వివిధ సంస్థల నుండి అధిక స్పందన వచ్చినట్లుగా ఆర్ఐఎన్ఎల్/ ఎన్‌బీసీసీ/ ఎన్ఎల్ఎంసీ అధికారులు అభిప్రాయపడ్డారు.

## భారతదేశం కోసం సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యువిని ప్రకటించిన స్కోడా ఆటో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో ప్రీమియమ్ మరియు అత్యంత నమ్మకమైన కార్లు అనగానే మనకు గుర్తుకు వచ్చేది స్కోడా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన మోడల్స్ వినియోగదారులను ఆకర్షించాయి. దీంతో ఇప్పుడు భారతదేశంలో మార్కెట్‌ను మరింత విస్తరించేందుకు, మరింత మంది వినియోగదారులకు చేరువ అయ్యేందుకు స్కోడా ఆటో ఇండియా ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా స్కోడా ఆటో ఇండియా ఒక సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యువి కోసం ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇది 2025 ప్రథమార్థంలో భారతదేశంలో ప్రారంభం అవుతుంది. ఇది కంపెనీ యొక్క మూడో మేడ్-ఇండియా ఉత్పత్తి. కొత్త కారు కుషాక్ మరియు స్లావియా వంటి MQB-A0-IN ప్లాట్‌ఫారమ్‌పై ఇది ఆధారపడి ఉంటుంది. ఈ కొత్త లాంచ్‌తో, స్కోడా ఆటో ఇండియా 2026 నాటికి ఒక్క ఏడాదిలో 100,000 అమ్మకాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా స్కోడా ఆటో సీఈఓ క్లాస్ జెల్మెర్ మాట్లాడుతూ, " ప్రపంచ వ్యాప్తంగా స్కోడా ఆటో అభివృద్ధికి భారతదేశ మార్కెట్ చాలా కీలకం. ఎందుకంటే సొంత మార్కెట్ బలం మరియు ఆసియా మరియు మిడిల్ ఈస్ట్ తో సహా కొత్త మార్కెట్లలో స్కోడా ఆటో విస్తరణ అభివృద్ధి మరియు తయారీ స్థావరానికి కేంద్రంగా ఉంది. మేము 2021 నుండి భారతదేశంలో రెండు రెట్లు ఎక్కువ అమ్మకాలను చూశాము. ఇప్పుడు భారతదేశంలో మరియు అంతర్జాతీయంగా వినియోగదారుల కోసం రూపొందించిన మోడల్‌ల పరిధిని మరింత విస్తరించడం ద్వారా నెక్స్ట్ స్టెప్ లోకి అడుగుపెడుతున్నాము. 2025లో రానున్న సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యువి వినియోగదారుల కోసం ఒక ముఖ్యమైన విభాగాన్ని జోడిస్తుంది. రోజురోజుకి విస్తరిస్తున్న స్కోడా పోర్ట్‌ఫోలియో, 2030 నాటికి ఫోక్స్‌వ్యాగన్ ఫ్యామిలీ బ్రాండ్‌ల కోసం దాదాపు 5 శాతం మార్కెట్ వాటాను సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా మా భారత వృద్ధి లక్ష్యానికి దోహదం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు ఆయన.

స్కోడా ఆటో 129 సంవత్సరాల ఘనమైన వారసత్వాన్ని కలిగి ఉంది. నవంబర్ 2001లో స్కోడా ఆటో భారతదేశ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2022 అనేది స్కోడా ఆటో ఇండియాకు అమ్మకాల పరంగా అద్భుతమైన సంవత్సరం. 2023తో కలిపి కలిపి, కంపెనీ 2 సంవత్సరాల కాలంలో 100,000 కార్లను విక్రయించింది.

అంతకుముందు, కంపెనీ ఈ మైలురాయిని సాధించడానికి 6 సంవత్సరాలు పట్టింది. MQB-A0-IN ప్లాట్‌ఫారమ్‌ను అమలులోకి తెచ్చినప్పటి నుండి కంపెనీ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తూనే ఉంది.

## వాలంటీర్లు చేస్తున్న కృషి అభినందనీయం : రాము

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో మంగళవారం నాడు వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కర్ణం రవి సభాధ్యక్షులుగా సచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, చింతలపాటి ప్రతాప్ రాజు, వీసం బంగారు బాబులు హాజరై వాలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా సేనాపతి రాము మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడానికి వాలంటీర్లను వారధులుగా నిలబడి నిస్వార్థంగా సేవ చేస్తున్నారన్నారు. మళ్లీ ప్రజలకు అవినీతి, ఇబ్బందులు లేని సంక్షేమ పథకాలు అందించాలంటే ప్రతీ ఒక్కరూ సైనికులుగా ఉంటూ వైసిపి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పీహెచ్ హై స్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ,ఎంపీపీ స్కూల్ చైర్మన్ మొల్లేటి ప్రసాద్,జడ్.పి.హెచ్ స్కూల్ మాజీ చైర్మన్ నగిరెడ్డి సత్యనారాయణ, నాయకులు పంచదారల బాబ్జి ,అన్నం వెంకన్ననాయుడు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వైఎస్ఆర్ సీపీ నాయకులు వాలంటీర్లు గ్రామ పెద్దలు జగనన్నతో కలిసి నడవడానికి మేము సిద్ధం అంటూ నినాదాలు చేశారు.



## అభివృద్ధి, సంక్షేమానికే పెద్ద పీట



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజక వర్గం 23 వవార్డు మద్దిలపాలెంలో మంగళవారం కెఆర్ఎం కాలనీ, ప్రియదర్శిని కాలనీ వరకు పురాతన మరియు మరమ్మతులకు గురైన భూగర్భ మురుగునీటి పైప్ లైన్ల మార్పు నిమిత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 77.20 లక్షల రూపాయల జీవీఎంసీ, నిధులతో విశాఖ నగరమేయర్ గొలగాని హరి వెంకట కుమారితో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ. 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, సత్యరెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా, మేయర్, ఎం.వి.వి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక గుత్తేదారునికి ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ రహీం, జీవీఎంసీ సిబ్బంది, గ్రామపెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, కన్వీనర్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రామచంద్రమ్మ పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయితీ గ్రామాల ఆరాధ్యదైవం శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారు పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము 5 గంటల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి మాజీ ఎంపీపీ దంపతులు మాసవరపు అప్పలనాయుడు - సునీత, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వియ్యపుచిన్నా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కూండ్రపు శ్రీను, కూండ్రపు మధు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన ఎల్అండ్‌టీ కార్మికుల నిరసన



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** ఎల్అండ్‌టి కార్మికులు యాజమాన్యం ముందు ఉంచిన 8 డిమాండ్లను పరిష్కరించాలంటూ మంగళవారం నాడు ఆందోళనలు కొనసాగించారు. సెంట్రల్ లేబర్ కమిషనర్‌తో, ఎల్ అండ్ టి యాజమాన్యం, స్థానిక సీఐ లక్ష్మణరావు, సిఐ దీనబంధు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు జి. దేవుడునాయుడు, ఎల్ అండ్ టి వర్కర్స్ ఆధ్వర్యంలో విశాఖపట్నం లేబర్ కమిషనర్ సెంట్రల్ ఆఫీస్ వద్ద చర్చలు నిర్వహించినట్లు సిఐటియు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా లేబర్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఆన్లైన్లో ఫిర్యాదు చేసి కార్మికులు తమ సమస్యలు చర్చించుకోవడానికి అవకాశం ఉందని, మీ సమస్యలపై ఆన్లైన్లో ఫిర్యాదు చేస్తే,వారి సమస్యలన్నీ చట్ట ప్రకారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ ఆదేశాల మేరకు యూనియన్ ప్రతినిధులు కార్మికులందరితో చర్చించి విధులకు హాజరయ్యే విధంగా చూస్తామని తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కారం కొరకు ఆన్లైన్ లో ఫిర్యాదు చేస్తామని కమిషనర్‌కి తెలిపారు.

## టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలి

### - నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణను టీడీపీ నాయకులు కార్యకర్తలు కలిసారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ క్రమ శిక్షణగల పార్టీ అనీ, టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. కార్యకర్తలు కృషి వల్లే పార్టీ ఇచ్చిన అన్నీ కార్యక్రమాలలో మొదటి స్థానంలో నిలిచామని అన్నారు. ఈ సంధర్బంగా భావోద్వేగానికి లోనయ్యారు. రెండు, మూడు రోజులలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడుతో జరిగిన చర్చలు, విషయాలను శ్రేణులకు చెబుతానని అన్నారు.

# మునగాకు ఆరోగ్యానికే కాదు మీ జుట్టు పెరుగుదలకు కూడా



దేశంలోని ఉష్ణమండల మరియు ఉప-ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. మొరింగ అంటే ఏమిటి? మనలో చాలా మందికి మొరింగ అంటే ఏమిటో తెలియదు.

అవును, మన భారతదేశంలోని అనేక పల్లెటూళ్లలో ఎక్కడ చూసినా దొరికే మునగాకు విదేశాల్లో మోరింగగా ప్రసిద్ధి చెందింది. మునగ చెట్టు మొక్క యొక్క వివిధ భాగాలు ప్రొటీన్, విటమిన్లు, బీటా-కెరోటిన్, అమైనో-యాసిడ్లు మరియు వివిధ ఫినోలిక్‌లకు మంచి మూలాలు.

**యాంటీబ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది**

పసుపులో పేటరీగోస్పెర్మిన్ ఉంటుంది, ఇది చుండ్రు, దురద స్కాల్ప్, సోరియాసిస్, ఎగ్జిమా మరియు బ్యాక్టీరియల్ బొబ్బలను యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్‌గా నివారించడంలో సహాయపడుతుంది.

**జుట్టు కణాల అభివృద్ధి**

మునగాకులో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది సెల్ బ్లాక్‌లను నిర్మిస్తుంది, కాబట్టి ఇది జుట్టును పునరుజ్జీవింపజేయడంలో, అలోపేసియాను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది నిద్రాణమైన హెయిర్ ఫోలికల్స్‌ని యాక్టివేట్ చేస్తుంది మరియు తద్వారా బట్టతల ప్రాంతాల్లో జుట్టు పెరుగుదలను పెంచుతుంది.

ఇది బయోటిన్ యొక్క గొప్ప మూలం. బయోటిన్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా తలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఇది జుట్టు యొక్క టెలోజెన్ దశను ఆలస్యం చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు కణాల దీర్ఘాయువును పెంచుతుంది.

**జుట్టు పెరుగుదలను పెంచుతుంది**

మునగాకులో ఒమేగా 3 యొక్క గొప్ప మూలం. ఇది జుట్టు పెరుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టుకు దీన్ని ప్యాక్ వేసుకున్నప్పుడు, అందులోని ఒమేగా-3 ఎక్కువగా పూత పూయబడి ఉంటుంది. ఇది హెయిర్ షాఫ్ట్ యొక్క కార్టెక్స్‌లోని రంధ్రాలను మూసివేస్తుంది. తద్వారా జుట్టు పోషణను నిలుపుకోవడంలో సహాయపడుతుంది మరియు తేమను పెంచడంలో సహాయపడుతుంది.

**ఇవన్నీ జుట్టు పెరుగుదలకు చాలా అవసరం**

మునగాకులో జింక్, విటమిన్ ఎ మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలకు చాలా అవసరం. జింక్ స్కాల్ప్‌లోని ఆయిల్ గ్రంథులను ఆరోగ్యంగా మరియు పోషణతో ఉంచుతుంది. ఇది ప్రధానంగా స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహిస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు అనుకూలంగా ఉండేలా చేస్తుంది. మోరింగా సోప్ వాడటం వల్ల పద్ధతి దాని ప్రయోజనాలను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

**జుట్టుకు మునగాకును ఎలా అప్లై చేయాలి?**

కొబ్బరి నూనె, జోజోబా నూనె లేదా ఆముదం కలిపి మునగాకు పొడి మిక్స్ చేసి అప్లై చేయవచ్చు. అరగంట తర్వాత తలస్నానం చేసుకోవాలి.

మునగాకును హెయిర్ ప్యాక్ లా కూడా అప్లై చేసుకోవచ్చు. మునగాకు పొడిని పెరుగు, రోజ్ వాటర్ మరియు రైస్ వాటర్ వంటి ద్రావకంతో కలపాలి. తలకు పట్టించి అరగంట తర్వాత స్నానం చేయాలి.

తాజా ఆకులను నీటిలో కాసేపు మరిగించాలి. వేడిని ఆపివేసి, నీటిని చల్లబరచండి. షాంపూ చేసిన తర్వాత, ఈ నీటిని మీ తలపై పోయాలి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. తర్వాత 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇప్పుడు మీ జుట్టును సాధారణ నీటితో కడగాలి.

**కొబ్బరి నూనెతో మునగాకుల పొడిని కలపండి.**

ఈ నూనెను వేడి చేసి మీ జుట్టుకు పట్టించండి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. ఈ నూనెను రాత్రంతా మీ జుట్టుకు రాయండి. మరుసటి రోజు షాంపూతో స్నానం జుట్టును కడగండి. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఈ ఆయిల్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.

మునగాకును హెయిర్ టోనర్‌గా ఉపయోగించవచ్చు. అయితే, ఈ ఆకును నీటిలో మరిగించి, స్ప్రేగా ఉపయోగించడం వల్ల సమాన ప్రయోజనాలు ఉంటాయి.

**దీన్ని జ్యూస్ లేదా రసం రూపంలో తీసుకోవడం కూడా చాలా మేలు చేస్తుంది.**

జుట్టు మరియు చర్మ సంరక్షణ కోసం ప్రొటీన్లు మరియు విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం.

# నడకతో నడ్డివిరిచే సమస్యలకు చెక్
## డైలీ వాకింగ్‌తో కింగ్‌లా బతికేయవచ్చు



నడక సహా రెగ్యులర్ శారీరక కార్యక్రమాలు మెరుగైన నిద్రను పొందడంలో సాయం చేస్తాయి. నిద్ర విధానాలను నియంత్రించడంతో పాటు ప్రశాంతమైన నిద్రను ప్రోత్స హించడంలో సహాయపడుతుంది.

నడక శ్వాసకోశ కండరాలను బలపరుస్తుంది. అందువల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం మెరుగు అవుతుంది. మెరుగైన ఆక్సిజన్ తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల పని తీరును ప్రోత్సహిస్తుంది.

నడక ఎండార్ఫిన్ల విడుదలను ప్రోత్సహిస్తుంది. వీటిని ఫీల్‌గుడ్ హార్మోన్లు కింద పేర్కొంటారు. ఇది ఒత్తిడి, నిరాశ, ఆందోళన లక్షణాలను తగ్గించడంలో సాయం చేస్తుంది.

వాకింగ్ వంటి తక్కువ ప్రభావ కార్యకలాపాలు కీళ్లపై సున్నితంగా ఉంటాయి. కీళ్ల వశ్యతను పెంచడంతో పాటు ఆర్థరైటిస్ వంటి ప్రమాదాన్ని తగ్గించడంలో సాయం చేస్తాయి.

నడక అనేది క్యాలరీలను బర్న్ చేయడానికి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి చక్కటి మార్గం. సమతుల్య ఆహార విధానాన్ని పాటించడం ద్వారా బరువు తగ్గడం సాధ్యం అవుతుంది. దీనికి శారీరక వ్యాయామం కింద నడకను జోడించాల్సి ఉంటుంది.

రెగ్యులర్‌గా వాకింగ్ చేయడం వల్ల రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి హృదయ ఆరోగ్యం మెరుగు అవుతుంది. మెరుగైన రక్తపోటు, కొలెస్ట్రాల్ నిర్వహణకు సాయం చేస్తుంది.

# పెరుగు బీపీని కంట్రోల్ చెయ్యటమే కాదు ఇంకేం చెయ్యగలదో తెలుసా



భారతీయ ఆహారంలో పెరుగు ఒక ముఖ్యమైన భాగం. భారతీయులు చాలావరకు తమ ఆహారంలో పెరుగును తీసుకుంటారు. ఒత్తిడిని తగ్గించి శక్తినిచ్చే ఆహారంగా పెరుగును చెప్పవచ్చు. ప్రస్తుత కాలంలో చాలా మంది యువత పెరుగును తీసుకోవటానికి ఇష్టపడటం లేదు. కానీ పెరుగులో ఉండే మహత్తు తెలిస్తే వారు కూడా రోజూ పెరుగును ఖచ్చితంగా తింటారు.

పెరుగులో ఉండే పోషకాలు మనకు ఆరోగ్యాన్ని ఇవ్వటమే కాకుండా అనేక ప్రయోజనాలను చేకూరుస్తాయి. పెరుగులో ప్రొటీన్, కాల్షియం, విటమిన్ బి 6, విటమిన్ బి12 వంటి అనేక పోషకాలు ఉంటాయి. పెరుగులో క్యాల్షియం ఎక్కువగా ఉండడం వల్ల అది దంతాలకు మరియు ఎముకలకు ఎంతో బాగా పని చేస్తుంది. ఎముకలను పెరుగు బలోపేతం చేస్తుంది.

శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు అనేక ఇతర పోషకాలు కూడా పెరుగులో పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజు ఒక స్పూను పెరుగు తింటే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. పెరుగు తినడం వల్ల ఒత్తిడి తగ్గి మెదడు బాగా పని చేస్తుంది. పెరుగు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు అందాన్ని కూడా ఇస్తుంది. పెరుగు జీర్ణక్రియను కూడా మెరుగు పరుస్తుంది.

పెరుగు అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. పెరుగు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. డీ హైడ్రేషన్ నుంచి కాపాడుతుంది. ప్రతిరోజు పెరుగు తినడం వల్ల అధిక రక్త పోటు ప్రమాదం తగ్గుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి దూరంగా ఉండడానికి పెరుగు ఎంతగానో ఉపయోగ పడుతుంది. హెయిర్ ఫొలికల్స్ నుంచి చర్మాన్ని మృదువుగా చేయడానికి పెరుగు పనికొస్తుంది.

ప్రతిరోజూ పెరుగును మధ్యాహ్నం పూట ఒక కప్పు తినడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. పెరుగు తినడం వల్ల నిద్ర సమస్యలు తగ్గుతాయి. పెరుగు చర్మం యొక్క అందాన్ని కూడా పెంచడానికి పలు రకాలుగా పనిచేస్తుంది. జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో కూడా పెరుగు ఉపయోగపడుతుంది. కాబట్టి పెరుగు తినడం ఒక ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ పెరుగు తినాలి.

# మైదాతో చేసిన సమోసా, పఫ్ వగైరాలు తింటున్నారా



చాలామంది మైదాతో చేసిన ఆహార పదార్థాలను తింటారు. బయట స్నాక్స్ రూపంలో దొరికే వాటిలోనూ పఫ్‌లు, నూడిల్స్, మంచూరియా, బ్రెడ్, బిస్కెట్, సమోసా ఇలా ఎందులో చూసినా మైదానే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రోజుల్లో మైదాపిండి లేకుండా మార్కెట్లో ఆహార పదార్థాలు దొరకడం కష్టమే. అయితే మైదాతో చేసిన పదార్థాలు రుచిగా ఉండటం వల్ల, మైదాతో అనారోగ్యం అన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా తింటున్నారు చాలామంది. అయితే మైదా ఎక్కువగా తింటే డేంజర్ అని హెచ్చరిస్తున్నారు వైద్యులు. మైదా వాడకం శృతి మించితే అనారోగ్యం కలుగుతుందని చెబుతున్నారు. మైదాని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరుగుతాయి. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

మైదా పిండితో తయారు చేసిన సమోసా, కచోరి వంటివి తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక పిల్లలు పఫ్స్ వంటి మైదాతో తయారు చేసిన పదార్థాలను ఇష్టంగా తింటారు. కాబట్టి వారికి మైదాతో తయారు చేసిన పదార్థాలను తినడం వల్ల కలిగే అనర్థాలను అర్థమయ్యేలా చెప్పాలని సూచిస్తున్నార

ఇక ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు మైదా వినియోగాన్ని తగ్గించాలని, దానికి బదులుగా గోధుమలు, చిరుధాన్యాలతో వంటలు తయారు చేసుకుని తినవచ్చని చెబుతున్నారు. ఇక మైదాకు వీలైనంత దూరంగా ఉంటూ సమతుల ఆహారం తీసుకుంటే, ప్రతి రోజు ఒక గంట పాటు వ్యాయామం చేస్తే, అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు.

# ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ఇన్ఫెక్షన్లు



గర్భం అనేది స్త్రీకి అద్భుతమైన సమయం. గర్భిణి స్త్రీ అంత జాగ్రత్తగా ఉండదు. తపస్సులాగా 9 నెలలు నిరీక్షించి జన్మనిచ్చి బిడ్డను కనడం ఓ ప్రత్యేక అనుభవం. మాతృత్వాన్ని అనుభవించిన తర్వాత స్త్రీ జన్మ సార్థకం అవుతుంది.

గర్భధారణ సమయంలో తల్లికి ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ సోకినట్లయితే, అది ఆమె పుట్టబోయే బిడ్డకు సంక్రమించే అవకాశం ఉంది. గర్భధారణ సమయంలో మాత్రమే కాకుండా, డెలివరీ తర్వాత కూడా, తల్లి వైరల్ ఇన్ఫెక్షన్ పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తల్లి బిడ్డకు ఇన్ఫెక్షన్ సోకకుండా జాగ్రత్త పడినప్పటికీ, బిడ్డ కొన్ని వైరల్ సంబంధిత సమస్యలతో బాధపడవచ్చు.

మనిషి ఎదుగుతున్న కొద్దీ సాధారణ ఇన్ఫెక్షన్లతో పోరాడే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో గర్భిణుల్లో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు గైన కాలజిస్టులు మరింత జాగ్రత్తలు తీసుకోవడం తప్ప నినరి. ఇది గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్ ద్వారా ఎదుర్కొనే సమస్యల సంఖ్యను తగ్గించవచ్చు.

చాలా ఇన్ఫెక్షన్లు తల్లి నుండి బిడ్డకు వ్యాపించవు. అయితే, ప్రసవ సమయంలో మాయ ద్వారా శిశువుకు కొన్ని ఇన్ఫెక్షన్లు సంక్రమించవచ్చు.

అలా అయితే, ఇది శిశువుపై తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది మరియు అకాల ప్రసవానికి దారితీయవచ్చు.

గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేసే కొన్ని వైరల్ ఇన్ఫెక్షన్ల జాబితా ఇక్కడ ఉంది:

**1. చికెన్ పాక్స్ లేదా మశూచి**

చాలా మంది పిల్లలు చికెన్ పాక్స్ చూశారు. దీనినే మశూచి అని కూడా అంటారు. ఇది వరిసెల్లా-జోస్టర్ వైరస్ వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. గర్భిణీ స్త్రీకి గర్భం దాల్చిన మొదటి త్రైమాసికంలో ఈ చికెన్ పాక్స్ సోకినట్లయితే, ఆ వైరస్ తల్లి మాయ నుండి బిడ్డకు చేరుతుంది. దీని వల్ల పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. ఇది మెదడులోని సెరిబ్రల్ కార్టెక్స్, కుంటితనం, హైడ్రోనెఫ్రోసిస్ అనే మూత్రపిండాల సమస్య, రెటీనాలో సమస్యలు వంటి పుట్టుకతో వచ్చే లోపాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా ప్రసవ సమయంలో శిశువుకు చికెన్ పాక్స్ ఇన్ఫెక్షన్ సోకితే, అది శిశువు కేంద్ర నాడీ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది.

**2. ఎంట్రోవైరస్ అంటువ్యాధులు**

ఈ ఇన్ఫెక్షన్ హెపటైటిస్, పోలియోవైరస్, కాక్సాకీ వైరస్ నుండి వస్తుంది. హెపటైటిస్ వైరస్ ఇందులో చాలా సాధారణం.

ఈ వైరస్ చర్మం, ఊపిరితిత్తులు మరియు కేంద్ర నాడీ వ్యవస్థకు సోకుతుంది. ఇది తల్లి మరియు పిండం ఇద్దరికీ ప్రాణాంతకం. హెపటైటిస్‌లో హెపటైటిస్ ఎ మరియు బి అనే రెండు వైరల్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయి. ఈ అంటువ్యాధులు ప్రారంభ దశలో చికిత్స చేయకపోతే, అవి చాలా ప్రమాదకరమైన పరిణామాలను కలిగి ఉంటాయి.

**3. హెపటైటిస్ ఎ ఇన్ఫెక్షన్**

ఇది హెపటైటిస్ బి అంత ప్రాణాంతక వైరస్ కాదు. ఇది మలం ద్వారా వ్యాపించే వైరస్. గర్భధారణ సమయంలో హెపటైటిస్ A వైరల్ ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు అలసట, కామెర్లు, ఆకలి లేకపోవటం, కడుపు నొప్పి, జ్వరం, అతిసారం మరియు వికారం.

అందువల్ల, ఈ లక్షణాలు ఉన్నట్లయితే, అది హెపటైటిస్ A వైరస్ అని అర్థం కాదు. ఎందుకంటే ఈ లక్షణాలు ఎక్కువగా వైరల్ వ్యాధులలో కనిపిస్తాయి. అలాగే, హెపటైటిస్ ఎ సోకిన కొంతమంది రోగులలో ఈ లక్షణాలు కనిపించవు. అందువల్ల, హెపటైటిస్ ఎ వైరస్‌ను గుర్తించడం కష్టం.

మరింత భరోసా కలిగించే విషయం ఏమిటంటే, ఈ ఇన్ఫెక్షన్ తల్లి మరియు బిడ్డపై ఎటువంటి దీర్ఘకాలిక దుష్ప్రభావాలను కలిగించదు. గర్భిణీ స్త్రీలకు హెపటైటిస్ ఎ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా, అదేవిధంగా రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా, ఈ వైరస్ నుండి సంక్రమణను నివారించవచ్చు.

**4. హెపటైటిస్ బి ఒక వైరల్ ఇన్ఫెక్షన్**

హెపటైటిస్ బి చాలా తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్. ఇది నేరుగా గర్భిణీ స్త్రీ కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ బి యొక్క లక్షణాలు హెపటైటిస్ ఎ మాదిరిగానే ఉంటాయి, అయితే సమస్య యొక్క తీవ్రత మరింత తీవ్రంగా ఉంటుంది.

ఈ ఇన్ఫెక్షన్ సోకిన వారికి వెంటనే చికిత్స అందించాలి. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా గర్భిణీ స్త్రీలకు కాలేయ క్యాన్సర్, కాలేయ వైఫల్యం మరియు మరణం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుంది.

**5. సైటోమెగాలో వైరస్**

సైటోమెగలోవైరస్ లేదా CMW వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సాధారణంగా హానికరం కాదు. ఈ వైరస్ సాధారణంగా నవజాత శిశువులకు మరియు చిన్న పిల్లలకు సోకుతుంది.

ప్రధానంగా నర్సరీలు మరియు డే కేర్ సెంటర్లలో పనిచేసే గర్భిణీ స్త్రీలు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. కాబట్టి వారు పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు మూత్ర విసర్జన చేసిన ప్రతిసారీ పరిశుభ్రత పాటించాలి. తరచుగా చేతులు కడుక్కోవాలి.

ఇది జనన రేటులో 0.5%-1.5% మందిని ప్రభావితం చేసే సాధారణ వైరస్. కొన్ని పరిశోధనల ప్రకారం, ఈ సైటోమెగలోవైరస్ దాదాపు 40 శాతం గర్భాలలో శిశువుకు వ్యాపిస్తుంది.

అనేక ఇతర రకాల వైరల్ ఇన్ఫెక్షన్లు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి. గర్భిణీ స్త్రీలు కొన్ని ఇన్ఫెక్షన్ల నుండి తమను తాము రక్షించుకోవడం కష్టమైనప్పటికీ, రోగనిరోధక శక్తిని పెంచడం మరియు మంచి పరిశుభ్రతను పాటించడం ద్వారా సంక్రమణ అవకాశాలను తగ్గించవచ్చు. పైన పేర్కొన్న లక్షణాలలో ఏవైనా మీకు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని చూడటం మంచిది.

# మీ గోళ్లు పెరగకముందే
## విరిగిపోతున్నాయా? ఈ లోపం కావచ్చు



అందమైన గోర్లు అందంలో భాగం మాత్రమే కాదు. గోర్లు కూడా ఆరోగ్యం గురించి తెలియజేస్తాయి. చిన్న దెబ్బకి మీ గోళ్లు విరిగిపోతే. మీ గోళ్లు పసుపు రంగులో ఉంటే మీ శరీరంలో పోషకాలు లోపించిన సంగతి తెలిసిందే. గోళ్లు పెరిగినప్పటికీ పదే పదే విరిగిపోతాయి. బలహీనమైన గోర్లు శరీరానికి పోషకాలు అవసరమని అర్థం. అయితే ఏదైనా పోషకాహార లోపం ఉంటే గోళ్ల సమస్యలు వస్తాయన్న విషయం మీకు తెలుసా?

**ప్రోటీన్:** ఆరోగ్యకరమైన, బలమైన గోర్లు నిర్మించడంలో ప్రోటీన్ సహాయపడుతుంది. గోళ్లు కెరాటిన్ అనే ప్రొటీన్‌తో తయారవుతాయి. శరీరంలో మాంసకృత్తులు లేనప్పుడు, గోర్లు బలహీనంగా, పెళుసుగా మారుతాయి. గోరు పెరుగుదల, బలానికి అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడానికి ప్రొటీన్ అవసరం. అందుకే కోడి మాంసం, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులను ఆహారంలో ఉంచుకోండి.

**బయోటిన్:** గోళ్లను బలోపేతం చేయడానికి, పెళుసుదనాన్ని నివారించడానికి బయోటిన్ అవసరం. మీరు గుడ్లు, బాదం, వాల్‌నట్‌లు, సాల్మన్, అవకాడోస్, చిలగడదుంపలు, కాలీఫ్లవర్ వంటి ఆహారాల నుంచి ఈ పోషకాలను పొందవచ్చు. ఈ పోషకం అందమైన జుట్టు ఏర్పడటానికి కూడా సహాయపడుతుంది.

**ఐరన్:** శరీరంలో ఐరన్ లోపం వల్ల గోళ్లు సులభంగా విరిగిపోతాయి. గోళ్లకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో, వాటి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇనుము ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ ఆహారంలో లీన్ మాంసాలు, సీఫుడ్, బచ్చలికూర, కాయధాన్యాలు, గుమ్మడికాయ గింజలు, ఎండు ద్రాక్ష, సిట్రస్ పండ్లు, స్ట్రాబెర్రీలు, బెల్ పెప్పర్స్ మొదలైన ఐరన్-రిచ్ ఫుడ్స్‌ను చేర్చండి.

**జింక్:** ఇది గోర్లు పెరిగేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ లోపం గోళ్ల పెరుగుదల, విరిగిపోవడానికి దారితీస్తుంది. జింక్ లోపాన్ని నివారించడానికి చేపలు, మాంసం, చిక్కుళ్ళు, గింజలు, విత్తనాలను ఆహారంలో చేర్చండి.

**ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్:** ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిలో గోరు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పోషకం గోళ్ల ఫ్లెక్సిబిలిటీని పెంచడంలో సహాయపడుతుంది. అలాగే గోళ్లు పొడిబారకుండా చేస్తుంది. మీ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ అవసరాలను తీర్చడానికి మీరు సముద్రపు ఆహారం, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు మొదలైన వాటిని తినవచ్చు.

**విటమిన్లు ఏ,సీ,ఈ:** విటమిన్లు ఏ,ఈ,సీ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇది ఆక్సీకరణ నష్టం నుంచి గోర్లు రక్షిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. విటమిన్- అనేది గోర్లు పెరిగేందుకు ఉపయోగపడుతుంది. దీని వల్ల కెరాటిన్ ఉత్పత్తికి సహాయ పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడుతుంది. ఇది గోరు బలానికి అవసరం. విటమిన్ ఇ గోళ్లకు తేమను, పోషణను అందిస్తుంది. ఈ పోషకాలను పొందడానికి మీ ఆహారంలో క్యారెట్, బంగాళదుంపలు, సిట్రస్ పండ్లు, బెల్ పెప్పర్స్, బెర్రీలు, గింజలు, విత్తనాలను చేర్చండి.

# స్పందనకు 336 అర్జీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులు, ఫిర్యాదులను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలను త్రిప్పి పంపే దరఖాస్తు లేదా ఫిర్యాదుపై తిరస్కరణ గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టరు ఎమ్. జాహ్నవి, డి.ఆర్.ఓ. బి.దయానిధి, డిఎల్ డివో మంజుల వాణి, భూ సర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ దరఖాస్తులు స్వీకరించారు. స్పందనలో ఫిర్యాదుదారుల నుండి 336 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, బి.జె.ఆర్. సుజల స్రవంతి ఎస్.డి.సి. కె.రమామణి, డి.టి.వో. లక్ష్మి సుహాసిని, సి.పి.వో. జి.రామారావు, విద్యుత్ శాఖ ఈ.ఈ. రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పి.ఆర్.ఈఈ వీరునాయుడు, డి.ఎస్.ఓ. కె.వి.ఎల్.ఎన్. మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి మహాలక్ష్మమ్మ, సంక్షేమ శాఖ డిడిలు కె.రాజెశ్వరి, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సంస్థలు ఈనెల 29 లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని అన్ని వ్యాపార సంస్థలు అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం ప్రాంతాల పరిధిలో గల దుకాణాలు, సంస్థలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని సహాయ కార్మిక కమిషనర్ కె.వసంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. లెసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యాపార యాజమాన్యం వారి సమీప గ్రామ సచివాలయంలో లేదా మీసేవ కేంద్రంలో ఈనెల 29వ తేదీ లోగా వ్యాపారులు విధిగా కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్ లెసెన్స్ తీసుకోవాలని ఆయన సూచించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలను ప్రతిసారీ వేయించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. స్పందన కార్యక్రమంలో ఆయన మార్చి 3వ తేదీన పోలియో ఆదివారాన్ని పురస్కరించుకుని ప్రచురించిన "ప్రతిసారి రెండుచుక్కలు" గోడ పత్రికను ఆవిష్కరించారు. కలెక్టరు మాట్లాడుతూ పోలియో మోతాదును ప్రతిసారీ తప్పక వేయించి పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డి.ఆర్.ఓ. బి.దయానిధి, డిఎల్ డివో మంజుల వాణి, భూసర్వే సహాయ సంచాలకులు గోపాలరాజా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ఏ.హేమంత్, డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ కిషోర్ కుమార్, నర్సీపట్నం వైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞావతి, తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ ఎఫ్ భారతీయ సైనికులు

బిఎస్ఎఫ్ అంటే బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్. వీరి డ్యూటీ ఏమిటి భారతదేశ సరిహద్దులలో శత్రు దేశాల నుండి శత్రువులు లోపలికి రాకుండా రక్షించడం. వారు ఆ విధంగా మన దేశ సరిహద్దులలో వారి భార్యా పిల్లలను కుటుంబాలను వదిలి బాధ్యతగా తమ ప్రాణాలను పణంగా పెట్టి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బోర్డర్లో పహారా కాస్తున్నారు.

కానీ ఇప్పుడు వారు శత్రువులను రాకుండా కాపలా కాయడం మాని భారతదేశంలోని హిందువులు చేయవలసిన కార్యక్రమాన్ని ఈరోజు బిఎస్ఎఫ్ సైన్యం చేపట్టింది. అంటే వారు దేశము లోపల జరిగే అన్యాయాలను అడ్డుకుంటూ మరోపక్క చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ తదితర దేశాల నుండి వచ్చే శత్రువులను కాపు కాస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి అక్రమంగా గోవులను బంగ్లాదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్న ఒక వర్గానికి చెందిన వారిని బిఎస్ఎఫ్ దళాలు అడ్డుకున్నాయి. అడ్డుకోవడమే కాదు గోవులను తిరిగి వారి దగ్గర నుండి స్వాధీన పరుచుకొని స్థానికంగా ఉండే గోశాలకు తరలించడం జరిగింది.

బంగ్లాదేశ్ నుండి వచ్చి పశ్చిమబెంగాల్లో స్థిరపడిన వారు మన సైనికుల పైనే దాడి చేస్తున్నారు.

ఇది చూస్తున్న దేశభక్తి ఉన్న ఎవరికైనా రక్తం సలసలా మసులుతుంది.

ఇది ప్రస్తుతం మన భారతదేశంలో ఉన్న ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఏర్పడిన వాతావరణం.

# వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌ను ఓడించండి అని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ పిలుపు ఇచ్చారు. ఆయన డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 12,918 గ్రామాల్లో గల 3.50 కోట్ల ప్రజలు కోసం ఢిల్లీ వరకు ఉద్యమం చేస్తున్నాము అని గుర్తు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడడం లేదు. 16 న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు వద్ద నిరసన చేస్తున్నాము. అన్ని రాజకీయ పార్టీల ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కౌన్సిలర్ల, కార్పొరేటర్ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ ఓటమి కోసం పిలుపు ఇచ్చాం.

వైసీపీ ఓటమి తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. ఎన్ని పోరాటాలు చేసినా సర్కారు స్పందించడం లేదు. ఇంటింటి ప్రచారం చేసి జగన్ చేసిన అన్యాయం వివరిస్తాము. కేంద్రం ఇచ్చిన 6,848 కోట్ల నిధులు దారి మళ్లించారు.

ఉపాధి హామీ నిధులు కూడా పక్క దారి పట్టించి ప్రజలకు అ న్యాయం చేశారు. వైసీపీ ప్రభుత్వం సుమారుగా 50 వేల కోట్ల నిధులు ఇవ్వకుండా స్వంత పథకాలకు వినియోగించారు. నవ రత్నాలలో రెండు రత్నాలకు గ్రామాల నిధులు మళ్లించారు. గ్రామాల్లో తాగు నీరు, సాగునీరు, కాలువలు, రోడ్లు, వీధి లైట్లు వేయడం లేదు. సర్పంచులకి గౌరవ వేతనం ముష్టి మూడు వేలు ఇస్తున్నారు. వాలంటీర్లకు రూ.ఐదు వేల వేతనం ఇస్తున్నారు. సర్పంచులు డమ్మీలు అవ్వడం వైసీపీ సర్కారు యోచన. మూడో రాజధాని విశాఖ అంటున్నారు.

సర్పంచులు, వాలంటీర్స్ ఎవరు కావాలో జగన్ తేల్చుకోవాలి. నిధుల మళ్లింపు మీద హై కోర్టులో కేసు వేసినా హియరింగ్ రాకుండా కుట్ర చేస్తున్నారు. సి ఎం జగన్ దించడానికి తాము కూడా సిద్ధం అని పేర్కొన్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ మూడేళ్ళుగా ఉద్యమాలు నడుస్తున్నాయి. రెండో దశ కింద అసెంబ్లీ ముట్టడి చేశాము.

జిల్లా అధ్యక్షుడు ముత్యాల రావు మాట్లాడుతూ, రాజ్యాంగ, చట్ట బద్ధమైన పాలన చేయడం లేదు. గ్రామాలకు మూడేళ్లుగా గ్రాంట్లు ఇవ్వడం లేదు. వైసీపీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి ద్వారా సత్తా చూపిస్తాం అని హెచ్చరించారు.

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం పంచాయతీల మీద ఉక్కుపాదం మోపుతోంది. సర్పంచులు ఉత్సవ విగ్రహాలు మాదిరిగా తయారయ్యారని విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీని వైసీపీ సర్పంచులు కూడా ఓడిస్తారు అని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మాజీ జెడ్ పి టి సి సభ్యుడు అమ్మోరు పాల్గొన్నారు.

# 71వ వార్డులో పలు కల్వర్టుల నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా గాజువాక జోన్ పరిధిలోని 71వ వార్డులో కల్వర్టులు, డ్రైన్‌లు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఆమె గాజువాక జోన్ 71వ వార్డు పరిధిలోని కుంచుమాంబ కాలనీ, తోకాడ, ఎల్ వి నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 368.33 లక్షల వ్యయంతో ఆర్.సి.సి. క్రాస్ కల్వర్టులు, కల్వర్టుల స్లాబు, డ్రైన్ నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందుతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గాజువాక ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా కల్వర్టులు కాలువలు నిర్మాణానికి సుమారు 3.68 కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గాజువాక ప్రాంతంలో తాగునీరు, విద్యుత్ దీపాలు, తారు రోడ్లు, సిసి రోడ్లు, కల్వర్టులు కాలువలు, పార్కుల అభివృద్ధి మొదలైన నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో గాజువాక ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు కల్పించడంలో వైయస్సార్ ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 22 ఫిర్యాదులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పోలీసు స్పందన కార్యక్రమానికి 22 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ నేరుగా ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదు దారులసమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ మురళీకృష్ణ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎస్సై టి.దివ్య పాల్గొన్నారు.

## నాటు సారా నిర్మూలన కోసం దేవరపల్లి పోలీసుల దాడులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ డి.ఎస్.పి వి.సుబ్బరాజు అధ్వర్యంలో దేవరపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై నాగేంద్ర, కె.కోటపాడు సిఐ స్వామి నాయుడులకు వచ్చిన సమాచారం మేరకు వాలాబు పంచాయతీ, పూలగరువు గ్రామ సమీపంలో 300 లీటర్ల బెల్లం పులుపు మరియు రైవాడ పంచాయతీ, రైవాడ రిజర్వాయర్ సమీపంలో దాడి చేసి 1,600 లీటర్ల మొత్తం 1,900 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి, 2 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకొని ఒకరిని అదుపులో తీసుకున్నారు దేవరపల్లి పోలీసులు. ఈ సందర్భంగా వాలాబు గ్రామంలో అనకాపల్లి డిఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ నాటు సారా తయారీ, అమ్మకం, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల వలన గ్రామానికి చెడ్డ పేరు వస్తుందని మరియు శాంతిభద్రత సమస్యలు ఏర్పడుతుందని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు పాల్పడితే సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ దాడులలో కె.కోటపాడు సిఐ స్వామి నాయుడు, చోడవరం సీఐ శ్రీనివాసరావు, కొత్తకోట సీఐ అప్పల నాయుడు మరియు కె.కోటపాడు సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# మార్చ్ 3కు రంగం సిద్ధం

- డా॥ జగదీశ్వరరావు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా॥పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మరియు జిల్లా ప్రొగ్రాం అధికారులు మార్చి 03వ తేదిన జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా॥ పి. జగదీశ్వర రావు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో మార్చి 03వ తేదిన నిర్వహించబోవు పల్స్ పోలియో కార్యక్రమం లో 0-5 సంవత్సరముల లోపు 2,08,163 చిన్నారులుకు పోలియో చుక్కలు వేయనున్నామని తెలియచేసారు. జిల్లా మొత్తంగా 1002 పోలియో కేంద్రాల ద్వారా వేయనున్నామన్నారు మరియు 74 మొబైల్ బృందాలు, 32 ట్రాన్సిట్ కేంద్రములలో కూడా పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లాలో 6,51,702 గృహాలను మార్చి 4,5 తేదిలలో బృందాలుగా ఏర్పడి పరిశీలిస్తామన్నారు. ఏ కారణం చేతనైనా పోలియో చుక్కలు వేసుకోకపోతే ఇంటి వద్దనే వేస్తామన్నారు. జిల్లాలో 2,65,820 డోసులు వాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, డా.ఎస్.జీవన రాణి, బి.నాగేశ్వర రావు, డెమో, డా॥ బి.ఉమా వతి, జిల్లా నోడల్ అధికారి, డా.ప్రశాంతి, RBSK డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఇన్‌చార్జ్, డా॥ మురళి కృష్ణ, ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్, డా॥ జగదీష్ ప్రసాద్, DSO, మురళి కృష్ణ, S.O, రవి శంకర్, MPHEO, నాగభూషణం, MPHEO పాల్గొన్నారు.

## అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం : పీరుచూరి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని శిరోధార్యంగా భావించి పార్టీ అభ్యర్థి విజయానికి పని చేస్తానని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పరుచూరి భాస్కర రావు వెల్లడించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పరుచూరి విలేకరుల సమావేశంలో 'పార్టీ నిర్ణయం మేరకు పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మా ముందున్న లక్ష్యం, గెలిపించిన తర్వాతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని' భాస్కర్ రావు ఆవేదనతో కళ్ళ నీళ్ల పర్యంతం మాట్లాడారు. ఇదేనా నా చివరి ప్రెస్ మీట్ అని కూడా ఆయన అన్నారు. కొణతాల రామకృష్ణను అనకాపల్లి అభ్యర్థిగా ప్రకటించే ముందు కనీసం ఒక మాట అయినా చెప్పి ఉంటే తనకు బాధ కలిగేది కాదని అన్నారు. అనకాపల్లిలో 24 సంవత్సరాలుగా రాజకీయ పరంగా తనకు అనుబంధం ఉందని అన్నారు. రాముడు అంతటి వాడికి 14 సంవత్సరాలు అరణ్యవాసం తప్పలేదని అయితే తనకు 24 ఏళ్ల వనవాసం వచ్చిందని భావోద్వేగానికి గురయ్యారు. తమ కార్యకర్తల కృషి ఫలితంగా అనకాపల్లిలో జనసేన బలంగా ఉందనే నమ్మకంతోనే అనకాపల్లి శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా జనసేన అభ్యర్థిని ప్రకటించిందని అన్నారు. జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా జనసైనికులు అందరం కొణతాల రామకృష్ణ విజయానికి కృషి చేస్తామని అన్నారు.

## ఎన్నికల సమయంలో నల్లధనం, మద్యం పై నిఘా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లో నల్లధనం, అక్రమ మద్యం అరికట్టడానికి అవసరమైన నిఘా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగదు తరలింపుపై నిఘా ఉంచడం చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవలసి వుంటుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఎన్నికల ప్రకటన తేదీ నుండి పని చేయడం ప్రారంభించాలన్నారు. ఏదైనా అనుమానాస్పదంగా భారీ మొత్తంలో గమనించినట్లయితే, అవసరమైన చర్య తీసుకోవాలన్నారు. రూ.10 లక్షలకు మించిన భారీ మొత్తం గురించిన సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖకు పంపించాలన్నారు. ఈ విషయాలపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ఐ.టి.శాఖ ఇనస్పెక్టర్ కెవిఎన్.టి.ఆర్ బాబ్జి, జిల్లా ఎక్సైజ్ సూరింటెండెంట్ ఎమ్.సునీత, లీడ్ బ్యాంక్ మేనేజరు సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమారి, ఎన్నికల విభగాం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, డిటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల నిరసన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింగ్ హోటల్ జంక్షన్ వద్ద భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు నర్సింగరావు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలియజేశారు.

వివరాలలోకెళితే రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28, 29 నిరసన కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో చేపట్టాలని దానిలో భాగంగానే సింగ్ హోటల్ జంక్షన్ వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మికులు జనార్దన్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.సుబ్బారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని, దశాబ్దాల పాటు ఇది భవననిర్మాణ కార్మికులకు ఉపయోగంగా ఉందని అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ నిధిని పూర్తిగా ఖాళీ చేసి దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, తద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమం ద్వారా రావలసిన పథకాలు అవీ కూడా పెండింగ్లో ఉన్నాయని దీన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. CITU JAGADAMBA ZONE ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రభుత్వం ఆదిలోనే ఇసుక మాఫియా అని పేరు చెప్పి ఇసుకను అందించకుండా చేశారని, అలాగే సిమెంటు, ఐరన్, పిక్క, ఇటువంటి రేట్లు విపరీతంగా పెరిగిపోయి భవన నిర్మాణ కార్మికుల పని లేకుండా చేశారని, కరోనాకాలంలో కూడా భవననిర్మాణ కార్మికులకు ఎటువంటి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి రాలేదని మొత్తం ఐదు సంవత్సరాలు బాధపడినా భవన నిర్మాణ కార్మికుల యొక్క డబ్బుల్ని భవన నిర్మాణ కార్మికులకు అందజేయకపోవడం, ఈ డబ్బులు వేరే కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం వల్ల తీవ్ర అన్యాయం జరిగింది అని తెలియజేశారు. మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, శ్రీను, నాయుడు, సిమ్మన్న, పార్వతి, వెంకటలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూ.100కే గ్రాము బంగారం, రూ.10కే కేజీ కందిపప్పు



గ్రాము బంగారం 100 రూపాయలే. కేజీ కందిపప్పు కూడా పది రూపాయలే. మంచి తరుణం మించిన దొరకదు. ఎక్కడో కాదు మన గుంటూరులోనే. అయితే అందరికీ కాదు. మా సంస్థలో సభ్యత్వం తీసుకున్న వారికే. అది కూడా మూడు వందల సభ్యత్వం తీసుకుంటే నిత్యావసర వస్తువులు మూడు సార్లు తీసుకోవచ్చు. వెయ్యి రూపాయల సభ్యత్వం ఉంటే ఏకంగా ఎన్నిసార్లైనా నిత్యవసర వస్తువులు పట్టుకెళ్లవచ్చు అంటూ ప్రచారం ప్రారంభించారు. ప్రచారం మాత్రమే కాదు ఏకంగా షాపు కూడా తెరిచారు. ఒకరిదిద్దరికీ ఇచ్చారు. కూడా ఆ తర్వాత ఏకంగా గ్రాము బంగారం వంద రూపాయలకే ఇస్తామంటూ మరో ప్రచారం చేశారు. అంతే కాదు పది గ్రాముల బంగారం 1500లకే అంటూ ఊదరగొట్టారు. ఇక్కడ కూడా ఒక్కరిద్దరికి ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని తండోపతండాలుగా జనం రావడంతోనే రేటు మార్చేశారు. నాలుగు గ్రాములు పదిహేను వేలు, పది గ్రాముల బంగారం రూ.24,000/- అంటూ చెప్పారు. దీంతో చాలామంది డబ్బులు కట్టారు. అదే విధంగా వేలకి వేలు కట్టి సభ్యత్వం కూడా తీసుకున్నారు. తీరా బంగారం ఇవ్వమని అడిగితే విదేశాల నుండి వస్తున్న బంగారాన్ని అధికారులు పట్టుకున్నారని రాజకీయ నేతల చేత రికమండేషన్ చేయించుకొని బంగారాన్ని విడిపించడానికి వెళ్లారంటూ ప్రచారం చేశారు. ఇదంతా ట్రాష్ అని తెలుసుకొన్న బాధితులు గుంటూరు పోలీసులను ఆశ్రయించారు.

ప్రజా సేవా ఛారిటబుల్ ట్రస్. ఇందులో పెద్ద పెద్ద రాజకీయ నాయకులున్నారు. వీరు పేదలకు సేవా చేయాలనుకుంటున్నారు. అందుకే తక్కువ ధరకే నిత్యవసర వస్తువులు అందిస్తున్నారు. మీరు కూడా సభ్యత్వం తీసుకుంటే తక్కువ ధరకే అన్ని వస్తువులు అందుతాయని శ్రీనివాసరావు, అనంత లక్ష్మి, నిర్మల్ అనే వ్యక్తులు ప్రచారం చేశారు. అంతే కాదు గుంటూరు నగరంలోని మంగళదాసు నగర్లో షాపు కూడా పెట్టేశారు. దీంతో అనేక మంది సభ్యత్వం నమోదు చేయించుకున్నారు. వీటితో పాటు టివి ఐదు వేలకే, ప్రిజ్ 3500, డబుల్ కాట్ మంచం ఏడు వేలే అంటూ నమ్మబలికారు. అందరి చేత డబ్బులు కట్టించుకున్నారు. ఇది ఇలా ఉండగానే గ్రాము బంగారం వంద రూపాయలే అంటూ మరో కొత్త ప్రచారాన్ని తెరపైకి తెచ్చారు. ఒకరిద్దరి గ్రాము బంగారం అందిచారు కూడా. దీంతో స్థానికంగా ఉండే అమాయకులైన మహిళలు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకొని డబ్బులు కట్టడం మొదలు పెట్టారు. ఒక్క గుంటూరే కాదు తెనాలి, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ఇలా ప్రచారం మొదలు పెట్టారు. దీంతో మూడు వందలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. మూడు కోట్ల రూపాయల మేరకు వసూలు చేశారు.

కొద్ది రోజుల నుండి శ్రీనివాసరావు అందుబాటులో లేకుండా పోయాడు. ఎక్కడికి వెళ్లాడని ఆరా తీస్తుంటే విదేశాలనుండి వస్తున్న బంగారాన్ని విమానాశ్రయంలో పట్టుకున్నారని విడిపించడానికి శ్రీనివాసరావు వెళ్లినట్లు చెప్పారు. రోజులు గడిచినా అతను పత్తా లేడు. దీంతో మోసపోయాని తెలుసుకున్న బాధితులు ఎస్పీ స్పందన కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుకు స్పందించిన ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేక విచారణకు ఆదేశించారు. ఇటువంటి ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ సూచించారు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలని చెప్పారు.

# ఆనందపురం హైస్కూల్‌లో చిత్రలేఖన పోటీలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పరిషద్ హైస్కూల్, ఆనందపురం నందు విశాఖ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చిత్ర లేఖన పోటీలను విశాఖ జిల్లా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధుసూదన రావు నిర్వహించారు. 100 మంది విద్యార్థులకు మొదటి రౌండ్ నిర్వహించి, 20 మంది విద్యార్థులకు ఫైనల్స్‌కు ఎంపిక చేసి చివరిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సోలేషన్ స్థానాలకు ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేస్తారు.

పై విజేతలకు మార్చ్ 1వ తేదీన స్థానిక నోవటెల్ హోటల్ నందు నిర్వహించు విందులో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రు.10,000/- వరకు నగదు బహుమతులను అందజేయ నున్నారు. అంతేకాక భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లను అందిస్తారు అని స్థానిక ఎల్‌డీఎం తెలియజేశారు.

# విమ్స్‌లో నేడు క్యాన్సర్ శిబిరం

## ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు బుధవారం క్యాన్సర్ పై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, చర్మం, ఎముకులకు సంబంధించిన క్యాన్సర్, ఊపిరితిత్తుల అన్నవాహిక క్యాన్సర్ మొదలగు క్యాన్సర్ నిర్ధారించే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే క్యాన్సర్‌కు సంబంధించిన చికిత్సలు కీమోథెరపీ, క్యాన్సర్ సర్జరీలను ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని క్యాన్సర్ పై తమకు ఉన్న అపోహలను పోగొట్టుకోవాలని కోరారు.

**ఉచిత వైద్య పరీక్షలు**

ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్‌ను నిర్ధారించే ఎఫ్ ఎన్ ఏ సి మరియు అవసరమైన వారికి మెమోగ్రం ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నోటి క్యాన్సర్ ఉన్నవారికి బయాప్సీ, గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ నిర్ధారించేందుకు ప్యాప్ స్మియర్ వంటి వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు..

# పద్మనాభం కేజీబీవీలో భేటీ బచావో బేటి పడావో




పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీలో మంగళవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి GCDO డాక్టర్ కాలేషా బేగం హాజరైతి మరియు అదనపు ICDS PO నీలిమాతో పాటు ICDS PO భీమిలి శ్రీదేవి కూడా భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో పాల్గొని. బాలికల భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చర్యలపై అవగాహన మరియు మానవ అక్రమ రవాణా లైంగిక దోపిడీ, దుర్వినియోగం, భావోద్వేగ సమతుల్యత సమస్యలను అధిగమించడానికి ఎలా స్పందించాలి. అనే విషయాలపై డాక్టర్ కాలేషా బేగం ప్రసంగిస్తూ పై విషయాలను ఉదాహరణలతో వివరించారు మరియు బాధితురాలిని ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు ఉంటాయో వివరించారు. ప్రిన్సిపాల్ కె. గ్రేస్ లిల్లీ, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు త్వరితగతిన విడుదల చేయించండి

## వైవి సుబ్బారెడ్డిని కోరిన నూకాంబికా పాలకవర్గం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక రావుగోపాల రావు కళాకేంద్రంలో జరిగిన వైస్సార్సీపీ సిద్ధం సభకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డిని, మంత్రి గుడివాడ అమరనాథ్ సమక్షంలో శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు. కలిసి వినతి పత్రం సమర్పించారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం అప్పటి చైర్మన్ హెూదాలో వున్న సుబ్బారెడ్డి హయాంలో పాలకమండలి చేసిన తీర్మానం ప్రకారం టీటీడీ నిధులనుండి 1 కోటి 50 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా ఆ నిధులు త్వరగా విడుదల అయ్యేలా ప్రస్తుత పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు సూచించాలని మంత్రి అమర్నాథ్, చైర్మన్ మురళీకృష్ణ, ధర్మకర్తలు, సుబ్బారెడ్డిని వినతి పత్రంలో కోరారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి త్వరితంగా ఉపయోగపడేలా తప్పనిసరిగా నిధులు త్వరలోనే విడుదలయ్యేలా కృషి చేస్తానని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, కొండూరు రవీంద్రనాథ్, మళ్ళవరపు ఈశ్వరరావు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, ఎక్స్-ఆఫీసియో సభ్యులు యనమండ్ర శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# మార్టూరు శ్రీ పరదేశిమాంబ అమ్మవారి సన్నిధిలో రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీ మార్టూరు గ్రామ ప్రజల ఇష్టదైవం, గ్రామ దేవత శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండగ మహెూత్సవం సందర్భంగా జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రత్నాకర్‌ని శాలువతో ఘనంగా సత్కరించారు. పండగ సందర్భంగా అమ్మవారికి రత్నాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పండగ గ్రామస్థులు ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారన్నారు. ముందురోజు జాగారం చేసి ఉదయం నుంచి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారన్నారు. సాయంత్రం గుర్రాలు ముందు నడుస్తుంటే, ఘటాలతో, గొడుగు నీడలో అమ్మవారిని వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళతారన్నారు.

గ్రామస్థులందరినీ శ్రీ పరదేశిమాంబ అమ్మవారు తన చల్లని చూపులతో కరుణించి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచి కరణం శ్రీనివాసరావు, కోడి నాగేశ్వరరావు, అల్లం అప్పారావు, మాజీ వైస్ సర్పంచి కరణం శ్రీనివాసరావు, బొడ్డపాటి చిన రాజారావు, ఇమంది శ్రీనివాసరావు, మత్తుర్తి నాగేశ్వర రావు, కోడి అప్పారావు, పోతిన సాదుబాబు, కరణం సోము నాయుడు, పండగ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# దండుపాళ్యం బ్యాచ్‌తో జగన్ సభలు : అనిత



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దండుపాళ్యం బ్యాచ్‌తో జగన్ సభలు నిర్వహిస్తున్నాడు, విశ్వసనీయత అనేది లేని వ్యక్తి జగన్, అబద్ధాలు మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ, ఇచ్చిన హామీలు నెరవేర్చని వ్యక్తి జగన్ రెడ్డి అని అన్నారు.

మద్యం లేకుండా చేసి జగన్ ఓట్లు అడుతానని అన్నాడు.

కొత్త మద్యం పాలసీ తెచ్చి అక్రమంగా సంపాదిస్తున్నాడు.

రాష్ట్రాన్ని నకిలీ మద్యంతో ముంచెత్తాడు. 30 లక్షల కుటుంబాల్లో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టాడు.

రాజధాని, పోలవరం, హెూదా, జోన్ లేకుండా సిద్ధం అని ఎలా అంటాడు? విశాఖలో ప్రభుత్వ ఆస్థులన్నీ తాకట్టు పెట్టేసారు.

మేం అధికారంలోకి వచ్చాక వాటి సంగతి చూసేందుకు ఏడాది పడుతుంది. మళ్ళీ జగన్ సీఎం అయితే జనాల అవయవాలను తాకట్టు పెడతాడు. చేతలేని, చేవలేని మంత్రి ఎవరంటే టక్కున కోడిగుడ్డు మంత్రి అని చెపుతారు టికెట్ పీకేసిన గుడివాడ నా నియోజకవర్గంకు ఇష్టమొచ్చినట్లు మాట్లాడతాడు గుడివాడ ఎక్కడ నేను ఎక్కడ నీకు నాకు పోలిక నేను టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలిని నేను పాయకరావు పేటలో పోటీ చేస్తున్నా నువ్వెక్కడ పోటీ చేస్తావో ముందు చెప్పు.

నీకు నియోజకవర్గం లేదు, నీకు ఓ కేడర్ లేదు, నిన్ను పరిగెత్తించి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

'జగన్‌ని సైకో ఎందుకు అనకూడదో చెప్పు. మంత్రిగా చేసిన నీకు నీ పార్టీలో స్థానం లేదు, ఫొటోలకు ఫోజులు తప్ప నువ్వు తెచ్చిన కంపెనీ పేరు చెప్పు, నియోజకవర్గంలోకి వచ్చావా? వెళ్ళావా? అన్నట్ట ఉండాలి. అంతేగాని ఇష్టానుసారంగా మాట్లాడితే గుడ్డు పగులుద్ది అంటూ లైవ్‌లో గుడ్డు పగులకొట్టారు.

దళిత మహిళను పరిగెత్తించి కొడతానంటేనే నీ పరిస్థితి అర్థం అవుతోంది. ముద్దపప్పుకు ఎక్కువ గన్నేరు పప్పుకు తక్కువ నువ్వు. పిడత పట్టుకున్న మిడతలా ఉన్నావు గుడ్డూ' అని ఓ మంత్రిని ఎద్దేవా చేశారు.

# విజయగణపతికి పంచామృతాభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం లో మంగళ వారం ఉదయం విజయ గణపతికి ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని విజయ గణపతికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎస్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు కనీస వసతులు కల్పించండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): పోలింగ్ కేంద్రాలకు విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి కనీస వసతులను సమకూర్చాలని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట ఆదేశించారు. పాడేరు నియోజక వర్గం తాహశీల్దారులు, సెక్టర్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలపై ఖచ్చితమైన సమాచారం అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది రవాణాకు అవసరమైన బస్సులు, జీపులకు ప్రతి పాదనలు ఇచ్చారని, ఆయా రూట్లలో బస్సులు జీపులు వెళ్లడానికి అనుకూలంగా ఉన్నది లేనిది పరిశీలించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన వెలుతురు ఉండే విధంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసారు. మరుగుదొడ్లు లేక పోతే కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రూ.20 వేల వ్యయంతో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ముందుగా రూ.10 వేలు అడ్వాన్సు ఇస్తామని, నిర్మాణం పూర్తయిన తరువాత మరో రూ.10 వేలు విడుదల చేస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పైకప్పులు సక్రమంగా లేకపోతే మరమ్మతులు చేయడానికి నిధులు ఇస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే ఉండాలని స్పష్టం చేసారు. పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల దూరంలో పొలిటికల్ పార్టీల కార్యాలయాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, పాడేరు నియోజకవర్గంలోని తాహశీల్దారులు, సెక్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 57 వేల డాలర్ల ఎగువకు బిట్‌కాయిన్



ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ మళ్లీ పుంజుకొని రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. 2021 తర్వాత తొలిసారి 54 వేల డాలర్లను దాటింది. ఓ దశలో 57 వేల డాలర్ల పైకి చేరుకుంది బిట్‌కాయిన్. ప్రస్తుతం 56 వేల ఎగువన ట్రేడవుతోంది. మరో క్రిప్టో కరెన్సీ ఎథీరియం సైతం 3200 మార్కు ఎగువన కొనసాగుతోంది. 2022 తర్వాత ఈ క్రిప్టోకు ఇదే గరిష్ఠం కావడం గమనార్హం.

అమెరికాకు చెందిన ప్రముఖ క్రిప్టో ఇన్వెస్టర్, సాఫ్ట్‌వేర్ సంస్థ మైక్రోస్ట్రాటజీ ఇటీవల 155 మిలియన్ డాలర్లు వెచ్చించి 3 వేల బిట్ కాయిన్లను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీనికితోడు బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌కు అమెరికా ఆమోదం తెలపడం కూడా క్రిప్టోలు రాణించడానికి మరో కారణం. ఈ కారణంతోనే బిట్‌కాయిన్‌లో చాలా రోజుల తర్వాత మళ్లీ కొనుగోళ్లు వెల్లువెత్తాయి.

2021లో క్రిప్టో కరెన్సీలు బాగా రాణించాయి. ఆ ఏడాది జీవనకాల గరిష్ఠాలను అందుకున్నాయి. బిట్‌కాయిన్ ఓ దశలో 60 వేల మార్కును కూడా దాటింది. ఆ తర్వాత వివిధ కారణాల వల్ల క్రిప్టో విలువలు భారీగా క్షీణించాయి. చాలా రోజుల పాటు 20 వేల స్థాయిలోనే కొనసాగిన బిట్‌కాయిన్ 2 ఏళ్ల తర్వాత మళ్లీ పుంజుకుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఇన్నాళ్లు వడ్డీ రేట్లను పెంచుతూ వచ్చింది. త్వరలో రేట్ల కోత చేపట్టే అవకాశం ఉంది. దీని కారణంగా మదుపరులు క్రిప్టోల వైపు మళ్లుతున్నారని, ఈ కారణంగానే వాటికి డిమాండ్ పెరుగుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# అమెరికాలో మళ్లీ తెల్లపొడి కలకలం : ట్రంప్ కుమారుడికి పంపిన దుండగులు





మయామి: అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తెల్లపొడి కలకలం సృష్టించింది. అధ్యక్ష అభ్యర్థిత్వానికి డొనాల్డ్ ట్రంప్ మరోసారి పోటీ పడుతున్న వేళ పెద్ద కుమారుడు ట్రంప్ జూనియర్‌కు వైట్ పౌడర్‌తో ఉన్న ఓ లేఖ వచ్చింది. దీంతో ఎమర్జెన్సీ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు.

ఫ్లోరిడాలోని ట్రంప్ జూనియర్ హోం ఆఫీసుకు గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు లేఖ పంపారు. దాన్ని తెరవగా తెల్లపొడి అంటుకుంది. దీంతో అత్యవసర సిబ్బందికి సమాచారమివ్వగా వారు ఆ పొడిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ పొడి ఏంటన్నది తెలియరానప్పటికీ అంత ప్రమాదకరం కాకపోవచ్చని అధికారులు భావిస్తున్నారు. సీక్రెట్ సర్వీస్ విభాగంతో కలిసి పామ్ బీచ్ షెరీఫ్ పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు.

ట్రంప్ జూనియర్‌కు ఇలా దుండగులు తెల్లపొడి పంపించడం ఇదే తొలిసారి కాదు. 2018లో ఓ సారి వైట్‌పౌడర్‌తో ఉన్న లేఖ రాగా దాన్ని ఆయన భార్య తెరవడంతో అనారోగ్యానికి గురయ్యారు. కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అంతకు ముందు 2016లో ట్రంప్ మరో కుమారుడు ఎరిక్‌కు కూడా ఇలాంటి లేఖనే పంపారు. ట్రంప్ టవర్‌కు రెండుసార్లు తెల్లపొడి కవర్స్ వచ్చాయి.

అమెరికాలో 2001లో తొలిసారి ఈ వైట్‌పౌడర్ తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పలు మీడియా సంస్థలు, ఇద్దరు సెనెటర్ల కార్యాలయాలకు ప్రమాదకర ఆంత్రాక్స్‌తో కూడిన లెటర్లను దుండగులు పంపించారు. వాటి కారణంగా అప్పట్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యం అందించండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): అనారోగ్య సమస్యలతో కెజిహెచ్‌కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. మంగళవారం కెజిహెచ్లో ఉన్న ట్రైబల్ సెల్‌ను సందర్శించారు. రాజేంద్ర ప్రసాద్ వార్డులో వైద్యం పొందుతున్న గిరిజనులను, విద్యార్థులను పరామర్శించారు. కె.జి.హెచ్‌లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పొందుతున్న గిరిజనులు ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. వైద్య పరీక్షల నిర్వహణకు, నాణ్యమైన మందులు సరఫరా చేయడానికి ఐటిడి ఏ నుండి కెజిహెచ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు ట్రైబల్ సెల్‌కు ఒక్క అంబులెన్సు మాత్రమే ఉందన్నారు. మరొక అంబులెన్సును కేటాయించామని చెప్పారు. బాధపడుతున్న 268 వివిధ ఆరోగ్య సమస్యలతో విద్యార్థులను కెజిహెచ్‌కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. వారిలో 247 మంది పిల్లల పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. 13 మంది వైద్య సేవలు పొందుతున్నారని, పూర్త స్థాయిలో వైద్యం అందించి నప్పటికి 8 మంది పిల్లలు దురదృష్టవశాత్తు మృత్యువాత పడ్డారని చెప్పారు. ముగ్గురు పిల్లలను ప్రైవేటు అసుపత్రికి తరలించి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి వైద్యాధికారిని కెజిహెచ్‌కు డిప్యూట్ చేసామన్నారు. ట్రైబల్ సెల్ వైద్యులు డా॥ సంపత్ నిరంతరం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న పిల్లలకు అవసరమైన శస్త్ర చికిత్సలు చేయడానికి తిరుపతి పద్మావతి ఆసుపత్రి అధికారులతో చర్చించామని చెప్పారు. పాడేరు డివిజన్ పరిధిలోని గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ జమాల్ బాషా, ట్రైబల్ సెల్ వైద్యాధికారి డా॥ సంపత్, కెజిహెచ్ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో కేజ్రీవాల్‌కు ఎనిమిదోసారి ఈడీ నోటీసుల జారీ

మద్యం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ ఎనిమిదోసారి సమన్లు జారీ చేసింది. గతంలో ఏడుసార్లు నోటీసులు జారీ చేయగా వివిధ కారణాలతో విచారణకు హాజరు కాలేదు. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ మార్చి 4న విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.

కేజ్రీవాల్ వరుసగా విచారణకు గైర్హాజరవుతుండటంతో దర్యాప్తు సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే కోర్టు ఆదేశిస్తేనే తాను విచారణకు హాజరవుతానని కేజ్రీవాల్ నిన్న తేల్చి చెప్పారు. తమను ఇండియా కూటమి నుంచి నిష్క్రమింప చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విచారణ పేరుతో ఒత్తిడి చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపిస్తోంది. కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తోంది.

# ప్రతిపక్షాలకు ఓటు వేసిన వారి పై పథకాల అమలులో వివక్ష చూపుతున్న ప్రభుత్వం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి మద్దిలపాలెం చైతన్య నగర్‌లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడుతూ అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దోమలు విపరీతంగా ఉన్నాయని, కాలవలు తరుచు శుభ్రం చేయటం లేదని, చిన్న చిన్న వీధులు కావటంతో ఇబ్బందులు ఎదురుకుంటునామని స్థానికులు తెలిపారు. మునిసిపల్ అధికారులతో మాట్లాడతానని ప్రియాంక హామీ ఇచ్చారు, స్థానికులకు కొంతమంది పింఛనులు తీసేసారని, మరి కొంతమందికి నమోదు చేయలేదని ప్రజలు చెప్పున్నారని అన్నారు. అర్హులకు కాకుండా అవసరం లేని వారికి ఇవ్వడం వల్ల నిజమైన అర్హులు నష్టపోతున్నారని, పేద ప్రజల దగ్గర రాజకీయాలేందుకని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ అభయం కింద రూ.5000/-లు ప్రతి నెల కాంగ్రెస్ ఇస్తుందని ఆమె అన్నారు.

# ప్రజలు, కార్యకర్తలు మనోభావాలను గౌరవించి పీలాకే అసెంబ్లీ సీట్ కేటాయించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల మనోభావాలను గౌరవించి అనకాపల్లి అసెంబ్లీ సీటును తెలుగుదేశం పార్టీ పీలా గోవింద సత్యనారాయణకు కేటాయించాలని టీడీపీ శ్రేణులు అధిష్టానాన్ని కోరారు. అనకాపల్లి నియోజకవర్గం టీడీపీకి కంచు కోటని, అటువంటి నియోజక వర్గాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటయించడం సబబు కాదని అన్నారు. 2014 నుండి నేటి వరకూ కార్యకర్తలతో మమేకం అయిన పీలా గోవింద సత్యనారాయణకు సీటును కేటాయిస్తే అఖండ మెజారటితో గెలుస్తామని అన్నారు. అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో వద్ద టీడీపి శ్రేణులు సమావేశం అయ్యారు. అనకాపల్లి టీడీపి పక్కాగా గెలిచే సీటు అనీ, కావాలంటే అధిష్టానం నియోజక వర్గంలో సర్వే చేసి పున: పరిశీలన చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, కొణతాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పెంటకోట రాము, కర్రి బాబీ, సిరసపల్లి సన్యాసి రావు, బొడ్డపు ప్రసాద్, పొలారపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, కొణతాల రత్న కుమారి, నంబారి శ్రీను, ఎంపీటీసీలు కడిమి గణేష్, షేక్ దర్గా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నడింపల్లిలో పైడితల్లి అమ్మవారి పండగ

అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్): అచ్యుతాపురం మండలం నడింపల్లిలో కొలువైయున్న ఉన్న శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండగను మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. "సమరసత సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం అమ్మవారి పండగ జరుపుకోవటం, వారం రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం ఘటాలను సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఊరేగించి అమ్మవారి పండగ నిర్వహించటం పూర్వకాలం నుండి వస్తున్న ఆచారమని ఎన్ని అడ్డంకులు వచ్చినా పండగ జరుగుతూ వస్తుందన్నారు. తెల్లవారుజాము నుండి



చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారని అన్నారు. ఉప సర్పంచ్ యాండ్ర పైడిరాజు, యాండ్ర వెంకట్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.


Sugar Free Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# అమృత్ భరత్ పథకం ద్వారా అరకు రైల్వే స్టేషన్‌లో రూ.16.31 కోట్లతో సుందరీకరణ పనులు





**పాడేరు/అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ పద్ధతిలో దేశంలోని పలు రైల్వే స్టేషన్లలో సుందరీకరణ పనులకు సంబంధించి శంకుస్థాపన చేయగా, స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ప్రారంభోత్సవ ప్రక్రియను అల్లూరి సీతారామరాజు జిల్లా సంయుక్త కలెక్టర్, రైల్వేశాఖాధికారులు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 16.31 కోట్ల రూపాయల నిధులతో అరకు రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు మెరుగైన భవనాలు, విశాలమైన వెయిటింగ్ హాల్, పురుషులు, మహిళలకు అవసరమైన మరుగుదొడ్లు తదితర వంటివి నిర్మించనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు శాశ్వత ప్రాతిపదికన రైల్వే స్టేషన్ లోపల భాగంలో, స్టేషన్ పరిసరాల్లో పునరాభివృద్ధి కార్యకలాపాలు చేపట్టేందుకు రైల్వే శాఖ అధికారులు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. 1966-67వ సంవత్సరంలో ప్రారంభమైన కొత్తవలస-కిరండోలు ఏకైక రైలు మార్గంలో ఉన్న అరకు రైల్వే స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి స్టేషన్ పునరాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని రైల్వేశాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అరకు రైల్వే స్టేషన్ సుందరీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు అంశాలపై రైల్వేశాఖ అధికారులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, రైల్వే శాఖాధికారుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇద్దరు బాలికల నృత్య ప్రదర్శనలు, మరో విద్యార్థిని దేశ గీతాలపన అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట, ఎఫ్ ఎ అండ్ సి ఏ ఓ, డబ్ల్యూ అండ్ ఎస్ అండ్ సీఎం ఐటీ వై. ఆనంద్, వాల్తేరు సీనియర్ డిఈఈ పండిటం, వాల్తేరు డి ఎఫ్ ఎం సుసన్ బ్లెస్సి బక్కి, అరకు రైల్వే ఏడియన్ దిలీప్ కుమార్ స్వాన్, రైల్వేఎఎస్ఐ ఆర్ఎం. మోహన్, రైల్వే సిబ్బంది పీపీ. రవికమార్, ఎంపీడీవో సిహెచ్. వెంకటేష్, తహసీల్దార్ పి. సోమేశ్వర రావు, స్థానిక జెడ్పీటిసి శెట్టి రోషిణి, ఎంపీటీసీ దురియా, ఆనంద్ కుమార్, అరకులోయ వర్తక సంఘం ప్రతినిధి బేతా, రాజారావు, బిజెపి నాయకులు కురుసా ఉమామహేశ్వరరావు, రామచందర్ అరకు రైల్వే స్టేషన్ కన్సల్టివ్ సభ్యులు పెనుమాక రవికుమార్, బి. సాయి మూర్తి, దొంబి నాయుడు, చినతల్లి పలువురు రైల్వే శాఖ అధికారులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రతిపక్షాలకు మతిపోతోంది : కొయ్య



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన న్యాయ సాధన సదస్సుతో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ అన్నారు. లక్షలాది మంది అభిమానులు, కార్యకర్తలు తరలి రావడంతో వైసీపీ నేతలు భయాందోళనలు చెందుతున్నారన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేసారు. లక్షలాది మంది అభిమానుల సాక్షిగా పోలవరం ప్రాజెక్ట్‌తో పాటు, కడప స్టీల్ ప్లాంట్, దుగ్గరాజుపట్నం పోర్ట్ నిర్మాణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పడతామని పీసీసీ అధ్యక్షురాలు చెప్పడంతో వైసీపీ, టీడీపీ నేతలకు నిద్రపట్టదన్నారు. ముఖ్యంగా ప్రతి పేద కుటుంబానికి నెలకు ఐదు వేల రూపాయలు ఇస్తామన్న హామీ ఆ రెండు పార్టీలతో పాటు బీజేపీ నేతలకు మతి చెడిపోయిందన్నారు. టీడీపీ, వైసీపీ పదేళ్ల పాలనలో ఏపీ సర్వ నాశనం అయిందని, అభివృద్ధి పూర్తిగా కుంటు పడిపోయిందని, షర్మిల నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజల కన్నీళ్లు, కష్టాలు తీరుతాయని యాదవ్ అన్నారు.

# జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల విజయానికి సమిష్టిగా కృషి చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం ఉత్సవ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు నాయకులకు, కార్యకర్తలకు ఉమ్మడి అభ్యర్థి పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఎక్కడా, ఎటువంటి సమస్యలు రాకుండా, ప్రజలకు అభ్యర్థి గ్లాస్ గుర్తును విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. అనకాపల్లి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న నేపథ్యంలో జీవీఎంసీ పరిధి మండలాలు గ్రామాలు తెలుగుదేశం జనసేన కలిసి పనిచేసి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీ అభ్యర్థి రామకృష్ణను గెలిపించుకోవలసిన అవసరం ఉందని, రాష్ట్ర భవిష్యత్తు ఎన్నికలపైనే ఆధారపడి ఉందని అన్నారు. వైసిపి పాలన అవినీతి, అక్రమాలు, దోపిడీలు, ప్రజలపై పన్నుల భారం, తెలుగుదేశం మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్‌ని, భవిష్యత్తు గ్యారెంటీని ప్రతి కుటుంబానికి వివరించాలని కోరారు. జనసేన అభ్యర్థి రామకృష్ణ మాట్లాడుతూ 'నేను ఎన్టీఆర్ అభిమానిని. చిన్నప్పుడు నుండి ఎన్టీఆర్ సినిమాలు చూస్తూ పెరిగానని అన్నారు. ఎన్టీఆర్ ఒక మహోన్నత వ్యక్తి అని అటువంటి వ్యక్తికి భారతరత్న రాకపోవడం దురదృష్టకరమ'న్నారు. తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని దిశ దిశలో చాటిన నాయకుడు ఎన్టీఆర్ అని, అలాగే తెలుగువాడు పివి నరసింహారావు ఎంపీగా పోటీ చేసినప్పుడు ఏకగ్రీవంగా గెలుపొందేందుకు ఆయన సహకరించిన తీరు ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో గెలవవలసిన అవసరం ఉందని, అందుకు మనమందరం బాధ్యతగా ఇరు పార్టీలు కమిటీలతో సమన్వయంగా వైసిపి ప్రభుత్వం అరాచకాల నుండి ప్రజలకు విముక్తి కలిగే విధంగా ప్రజల ముందుకు వెళ్లాలని 50 రోజులు కష్టపడితే అధికారం వస్తుందని నాయకులకు కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, నామినేటెడ్ పదవులు ఇరు పార్టీలు కలిసి తీసుకునే నిర్ణయం ప్రకారమే జరుగుతాయని అపోహలకు తావు లేదని రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కొట్ని రామకృష్ణ, కుంద్రపు రాము నాయుడు, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్మోహన్, మల్ల గణేష్, గుడాల సత్యనారాయణ, ధనాల విష్ణుకుమార్ చౌదరి, పిళ్ళా తారకేశు, కడిమిశెట్టి నరసింగరావు, పొలిమేర నాయుడు, భక్తుల లక్ష్మి, దాడి వీర వెంకట అప్పారావు, కర్రి మల్లేశ్వరరావు, మల్ల శ్రీరాములు, ఆడారి జగన్నాథరావు, కొన శ్రీనివాసరావు, జనసేన నాయకులు మల్ల శ్రీనివాసరావు, శ్రీరామదాసు, గోవింద, దూలం గోవి, తాడి రామకృష్ణ, గళ్ళ కొండలరావు, పూడి త్రినాథ్, కోట్ని రాంబాబు, చెక్కల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో శాస్త్రీయ కథనాలు ప్రదర్శించనున్న అపోలో ఆర్థో హెచ్ఒడి డా.అబ్దుల్ డి ఖాన్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ సంవత్సరం మే నెలలో జర్మనీ హాంబర్గ్‌లో జరగనున్న ఇఎఫ్ఒఆర్టి వార్షిక సదస్సులో మౌఖిక ప్రదర్శన కోసం తాను రూపొందించిన రెండు శాస్త్రీయ కథనాలు ఆమోదించబడ్డాయని నగరంలోని అపోలో ఆసుపత్రి ఎముకల విభాగం హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడ జరిగే ప్రతిష్ఠాత్మక ఇఎఫ్ఒఆర్టి (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్స్ అండ్ ట్రామాటాలజీ) వార్షిక సదస్సులో తాను సమర్పించిన ఈ శాస్త్రీయ పరిశోధన కథనాలు ఎంపిక చేయబడ్డాయన్నారు. యూరోపియన్ వార్షిక సదస్సులో ప్రెజెంటేషన్ కోసం ఈ పేపర్లను ఆమోదించడం అనేది ఇక్కడ పనిచేస్తున్న వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవంగా భావించాలన్నారు. ఈ మేరకు తనకు ఆ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను పంపిందన్నారు. ఒక శాస్త్రీయ కథనంలో మన రాష్ట్రంలో మొదటిసారిగా తాను చేసిన అరుదైన ఒక శస్త్రచికిత్స ఉందన్నారు. తాను ఒక రోగికి హగ్లండ్స్ వైకల్యాన్ని అధిగమించడం కోసం హిండ్‌ఫుట్ ఎండోస్కోపిక్ కాల్కానియోప్లాస్టీని చేశానన్నారు. ప్రస్తుతం రోగి మంచి ఫంక్షనల్ రికవరీని కలిగి ఉన్నాడన్నారు. ఆసుపత్రిలో చేరిన 48 గంటల లోపున ఒక వృద్ధుని తుంటి పగుళ్లపై ఆపరేషన్ చేసి తద్వారా సమస్యలు వచ్చే అవకాశాన్ని బాగా తగ్గించగలిగానన్నారు. దీన్ని రెండో శాస్త్రీయ కథనంగా వారు ఆమోదించారన్నారు. మే నెలలో జరగనున్న ఈ అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక వైద్య సదస్సుకు తాను స్వయంగా హాజరై దీన్ని ప్రెజెంట్ చేస్తానన్నారు.

# కాపులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలనే గెలిపిస్తాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా కాపు నాడు ఆధ్వర్యంలో కాపు ఉద్యమ జే ఏ సి రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం మేఘాలయ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ మాట్లాడుతూ, కాపు ఉద్యమ జే ఏ సి 2015 నుంచి కాపుల సంక్షేమ కోసం పాటు పడుతుంది అని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ముద్రగడ నాయకత్వంలో జైలుకి వెళ్లి, స్టేషన్లలో పడిగాపులు కాసిన నేతలు వున్నారు. చిత్తశుద్ధితో పోరాటం చేసి వెనక్కు చూస్తే బాధ మిగులుతుంది. కాపులకు ప్రభుత్వ భరోసా లేదు. బీసీ జాబితాలో చేరిస్తే మేలు జరుగుతుంది. తమ పోరాటంలో 80 శాతం సక్సెస్ అయ్యాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన రిజర్వేషన్ నివేదిక ఇవ్వాలి. 20 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

వచ్చే ఎన్నికల్లో కాపు ఓట్లు కావాలి అంటే తమ సమస్యలు కోల్డ్ స్టోరేజ నుంచి తీయాలి అని డిమాండ్ చేశారు. 28 శాతం జనాభా ప్రకారం టికెట్స్ ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు నామినేటెడ్ పోస్టులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తూర్పు కాపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. రాయల సీమ లో కూడా కాపులకు ప్రాధాన్యత లేదు.

కాపు జేఏసి ద్వారా ముద్ర గడ పద్మనాభంకి రాజకీయ పార్టీలు సముచిత గౌరవం ఇవ్వాలి అని కోరారు.

కాపు నాడు నేత సాయి సుధాకర్ మాట్లాడుతూ కాపులకు 25 శాతం టిక్కెట్లు ఇవ్వాలి అని కోరారు. ఎక్కువ టిక్కెట్లు ఇచ్చే వారినే గెలిపిస్తాము అని స్పష్టం చేశారు.

గతంలో రెండు టిక్కెట్లు ఇచ్చేవారు. కాపు ఉద్యమ నేతలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. కాపునాడు నేత ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ, జే ఏ సి లో కాపు సమస్యలు మీద చర్చ జరిగింది. కాపులను బీసీల్లో చేర్చాలి అని కుప్పు స్వామీ కమిటీ సిఫారసు చేసినా అమలు చేయలేదు. ఏటా వెయ్యి కోట్లతో సంక్షేమం కోసం నిధులు ఇస్తామని మాట తప్పారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు, విదేశీ విద్య, కాపు భవన్లు నిర్మాణం చేస్తాము అన్నారు. సి ఎం జగన్ ఏటా రెండు వేల కోట్లు ఇస్తాము అన్నారు. తీరా ఇప్పుడు అన్ని పథకాలు కింద కాపులకు 30 వేల కోట్లు ఇచ్చాము అంటున్నారు.

వైసీపీ ప్రభుత్వం కాపు నేతలు పేర్లు కొన్ని కొత్త జిల్లాలకు పెట్ట లేదు అని విచారం వ్యక్తం చేశారు. కాపులకు సామాజిక న్యాయం చేయాలి అని కోరారు.

బాక్సింగ్, జూడో, రెజ్లింగ్ కోచ్ పాండు రంగరుక్మాకర్‌ను ఘనంగా సత్కరించారు. తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించిన అతని శిష్యుడిని సన్మానించారు.

మీడియా సమావేశంలో జిల్లా కాపు నాడు నేతలు బీ ఎస్ మూర్తి, నక్కా వెంకట రమణ, తోట నగేష్, కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు, కే.సత్యనారాయణ, శ్రీదేవి, నల్లా విష్ణు, వాసు రెడ్డి, యేసు దాసు, చందు జనార్ధన్, ఆరెడ్డి ప్రకాష్, ముత్యాల రామ దాస్, కిక్కిరెళ్ళ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.


శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము
మొగిలిచెర్ల - నెల్లూరు జిల్లా



బృందావనార్చన సేవ
తేది:01-03-2024 శుక్రవారం

మన మొగిలిచెర్ల అవధూత శ్రీదత్తాత్రేయ స్వామి వారి అనంత తపఃశక్తి నిక్షిప్తమయున్న బృందావనాన్ని (సమాధి) మీ స్వహస్తాలతో అభిషేకించే

అద్భుత అవకాశం ఇది!!
రండి... పాల్గొనండి... తరించండి!!!

గమనిక : బృందావనార్చన సేవ
మార్చి 1వ తేది ఉదయం గం॥ 8.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది.

వివరములకు సంప్రదించవలసిన నెంబర్ 99 08 97 36 99


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676